సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఆదివారం 23, జూన్ 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

## మార్కెట్ యార్డ్ పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు






3లో...




- 15 తులాలు నగలు మాయం వెనుక ఎవరి హస్తం ఉంది.
- మాకెం తెలయదదంటున్న బ్యాంక్ సిబ్బంది
- పోలీసులను ఆశ్రయించిన బాదితురాలు
- గతంలో ఈ బ్యాంకులోనే ఖాతాదారులకు కుచ్చుటోపి పెట్టిన సిబ్బంది
- ఘటన జరిగి నెలలు గడవక ముందే మరో ఘటన

# ఈ బ్యాంక్‌లో ఏం జరుగుతుంది

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :** ఈ బ్యాంక్ లో ఏం జరుగుతుందంటూ ప్రశ్నించుకుంటున్నారు ప్రజలు,ఖాతాదారులు. అసలు ఈ బ్యాంక్ లో ఉన్న తామ ఖాతాలు,బంగారానికి రక్షణ ఉందా ,లేదా అర్దం కాక తలలు పట్టుకుంటున్నారు. గతంలో ఈ బ్యాంకు సిబ్బంది చేతివాటం ప్రదర్శించి ఖాతాదారులకు కుచ్చుటోపి పెట్టి లక్షలు కాజేసిన ఘటన మరచి నెలలు కూడా కాకముందే మరో వార్త దావనంలా వ్యాపించటంతో ఖాతాదారులకు ముచ్చెమటలు పడుతున్నాయి. బ్యాంకు ఉన్నతాధికారులు సిబ్బంది కదలికలపై నిఘా పెట్టకపోవటంతోనే వరుస సంఘటనలు జరుగుతున్నాయని ఖాతాదారులు ఆరోపిస్తున్నారు. ఇక అసలు విషయానికొస్తే పట్టణ పరిధిలోని తోట వెంకటరావు వీధిలో నివాసం ఉంటున్న రిటైర్డ్ ఎంప్లాయ్ సర్దార్ షరీఫ్ కుమార్తె ఎండి ఫరాజ్ హైద్రాబాద్ లో నివాసం ఉంటూ , 11 ఏళ్ళగా సత్తుపల్లిలోని ఓ ప్రైవేట్ బ్యాంకులో ఖాతా తెరచి నగదు,బంగారు లావాదేవీలు నిర్వహిస్తున్నారు.



# హామీలను నెరవేర్చడంలో వెనక్కు తగ్గే ప్రసక్తే లేదు...!

వచ్చే నెల నుంచి రూ.31 వేల కోట్లతో రుణమాఫీ అమలు

నేలకొండపల్లి మండల పర్యటనలో మంత్రి పొంగులేటి



**సూర్య బ్యూరో/ నేలకొండపల్లి మేజర్ న్యూస్ :** పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఇందిరమ్మ ప్రభుత్వం వెనక్కు తగ్గే ప్రసక్తే లేదని, ఎన్నికల సమయంలో ఏ హామీలను ఇచ్చామో వాటన్నింటిని విడతల వారిగా నెరవేర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.

2వ పేజీలో...

## నూతనంగా నిర్మించిన హాస్పటల్ భవనాన్ని పరిశీలించిన సీఈవో..



**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బనిగండ్లపాడు లో నూతనంగా నిర్మించిన హాస్పిటల్ భవనాన్ని ఖమ్మం జిల్లా జడ్పీ సీఈవో వినోద్ శుక్రవారం పరిశీలించారు. కాంట్రాక్టర్ కృష్ణారావుని పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ సాకిత్ రెడ్డి,శశిపురణా, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక





3లో...

## రుణమాఫీ అమలు పట్ల రైతులు హర్షం

ముఖ్యమంత్రికి పాలాభిషేకం




2లో...

# ఈ బ్యాంక్‌లో ఏం జరుగుతుంది

మొదటి పేజీ తరువాయి

గత ఏడాది ఆగస్ట్ 2న తన వద్ద ఉన్న 4 బంగారపు గాజులు, నల్లపూసల తాడు, 4 ఉంగరాలు. నక్లెస్ తోపాటు కొన్ని వెండి వస్తువులను లాకర్ తీసుకుని భద్రపరిచి, తిరిగి హైదరాబాదుకు పయనమైంది. ఈ క్రమంలో ఈ నెల 12న సదరు బ్యాంక్ మేనేజర్ డి.పరాజ్ కు ఫోన్ చేసి మీ లాకర్ బయటకు వచ్చినట్లు కనిపిస్తుందని,వచ్చి లాకర్ ను చెక్ చేసుకోవాలని సమాచారం అందించారని బాదితురాలు తెలిపింది. ఈనెల 18న బాదితురాలు బక్రీద్ పండుగను పురస్కరించుకొని సత్తుపల్లి కి వచ్చి, 19న బ్యాంకుకు వెల్లి లాకర్ ను పరిశీలించగా లాకర్ లో ఉన్న సుమారు 15 తులాల బంగారపు వస్తువులు కనిపించకపోవటం,బంగారంతో కలిపి ఉంచిన వెండి వస్తువులు మాత్రమే లాకర్ లో ఉన్నట్లు గుర్తించి తక్షణమే బ్యాంక్ మేనేజర్ ను ప్రశ్నించగా , మేనేజర్ సదరు బాధితురాలిని దభాయిస్తూ , మీరే మధ్యలో వచ్చి నగదు తీసుకెళ్ళి ఉంటారని తెలపటంతో అవాక్కై పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది.

## రుణమాఫీ అమలు పట్ల రైతులు హర్షం

**ముఖ్యమంత్రి కి పాలాభిషేకం**



**కల్లూరు, సూర్య మేజర్ న్యూస్(జూన్22):** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ అమలు చేయాలని క్యాబినెట్ ఆమోదం తెలపటం తో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు, రైతులు ఆనందం వ్యక్తం చేశారు.రుణమాఫీ అమలు కి క్యాబినేట్ ఆమోదించటం తో కల్లూరు మెయిన్ రోడ్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఒకే దఫాలో రెండు లక్షల రైతు రుణమాఫీ ప్రకటించన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు రైతులు పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో పసుమర్తి చందర్ రావు, భాగం ప్రభాకర్ చౌదరి, బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆళ్ళకుంట నరసింహారావు, లక్కినేని రమేష్, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు రైతులు తరితరులు పాల్గొన్నారు.

## బాదావత్ బాల్య మృతికి పొంగులేటి నివాళులు



**కూసుమంచి :** మండలంలోని వాల్యాతండా గ్రామానికి చెందిన బాదావత్ బాల్య మృతికి తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శనివారం ఆయన మృతి చెందగా మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. బాల్య ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## పల్లపు ఆంజనేయులు, నర్సమ్మ దంపతుల భౌతిక కాయాలకు నివాళులు అర్పించిన పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



**వైరాసూర్యరూరల్ న్యూస్:** వైరా మున్సిపాలిటీ పరిధి 02వ వార్డులో కరెంట్ షాక్ తో పల్లపు ఆంజనేయులు, నర్సమ్మ దంపతులు మరణించినారు అది తెలిసి వారి నివాసానికి వెల్లి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు వారి భౌతికకాయాలను సందర్శించి నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబ ప్రగాఢ సానుభూతి తెలిపిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఈ కార్యక్రమంలో వారితో పాటు స్థానిక కౌన్సిలర్ బత్తుల గీత శ్రీను,మున్సిపాలిటీ ఛైర్మన్ సూతకాని జైపాల్, బొర్రా రాజశేఖర్, పొదిల హరినాథ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, పల్లపు కొండలు, బండారు తిరుపతిరావు, బండారు నాగరాజు, దరవత్ శంకర్ నాయక్, గుండ్రాతిమడుగు మాజీ సర్పంచ్ అప్పం సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## హామీలను నెరవేర్చడంలో వెనక్కు తగ్గే ప్రసక్తే లేదు...!





మొదటి పేజీ తరువాయి





నేలకొండపల్లి మండల పర్యటనలో భాగంగా మోటాపురం, శంకరగిరి తండా, రాజేశ్వరపురం, అమ్మగూడెం, కోరట్లగూడెం, కోనాయిగూడెం, అరెగూడెం, ఆచార్లగూడెం, బోదులబండ, మండ్రాజుపల్లి తదితర గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ కోసం అన్ని సమకూరుస్తున్నామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో వచ్చేనెల జూలై నుంచి రుణమాఫీ అమలవుతుందని తెలిపారు. రూ.31 వేల కోట్లతో రైతుల రుణమాఫీ జరుగుతుందని వెల్లడించారు. ప్రభుత్వం చేయబోయే రుణమాఫీని తట్టుకోలేక ప్రతిపక్షం వాళ్లు నోరుజారి ఏవేవో మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పేదవాళ్లలో అతిపేదవాళ్లకు ముందు మంజూరు చేస్తామన్నారు. లిఫ్ట్ లు రిపేరు చేయించి రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. రాజేశ్వరపురం గ్రామంలో నేలకొండపల్లి మండల కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎం శిక్షణా తరగతులు సమాజ గమనాన్ని మార్చేది మార్క్సిజం... మన్నేపల్లి సుబ్బారావు






**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్ :** ముదిగొండలో శనివారం సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ రాజకీయ పాఠశాల శిక్షణ తరగతులు ముదిగొండ మచ్చా వీరయ్య భవనంలో ఏర్పాటు చేశారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులు రెండు రోజులపాటు జరుగుతాయి. ఈ శిక్షణా తరగతుల్లో పార్టీ సిద్ధాంతాలు, సమకాలిన రాజకీయ పరిస్థితులపై పార్టీ కార్యకర్తలకు శిక్షణ ఇస్తారు.అసమానతలు లేని సమ సమాజ కోసం కుల.మత రహిత సమాజం సాధన కొరకు మార్క్సిజమే ప్రత్యామ్నాయం అని సీపీఎం రాష్ట్ర నాయకులు మన్నేపల్లి సుబ్బారావు తెలిపారు. ముదిగొండలోని మచ్చా వీరయ్య భవనంలో రెండు రోజుల పాటు నిర్వహించే మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులలో భాగంగా మొదటి రోజు నిర్వహించిన వర్తమాన రాజకీయాలు అనే తరగతిని ఆయన పాల్గొని బోధిస్తూ ఫ్యూడల్ వ్యవస్థ నుండి నేటి స్వాతంత్ర పాలన వరకు ప్రజల మధ్య కుల మత వర్గాలుగా విభజించబడుతు ప్రజల మధ్య విద్వేషాలుసృష్టించబడింది నేటి పాలకులు ప్రజల ఆస్తులను ప్రైవేట్ గుత్తా పెట్టుబడి దారుల కు దారాదత్తం చేస్తుందని దేశ సంపదలో 40శాతం దేశ సంపద అదాని వద్ద పోగుచేయబడినది అన్నారు. ప్రశ్నించడమే నేరమైన ఈ సమాజంలో ప్రజలపై దాడులు పెరిగాయని దళితులు మైనార్టీల పై రాజకీయ దాడులకుసంఘ పరివార శక్తులు ప్రేరేపిస్తున్నాయని కమ్యూనిస్ట్ పార్టీ కార్యకర్తలు నిబద్ధత గల కార్యకర్తలుగా తయారయి సమాజ మార్పునకు కృషి చేయలని కోరారు. సాయంత్రం ఆర్థిక విధానాలు అనే క్లాస్ ను పిట్టల రవి బోధించారు. ఆ క్లాస్ లకు ప్రిన్సిపాల్ గా టీయస్ కళ్యాణ్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, వైస్ ఎంపీపీ మంకెన దామోదర్, ఎంపీటీసీ కోలేటి అరుణ, సీపీఎం మండల నాయకులు వేల్పుల భద్రయ్య, ఇరుకు నాగేశ్వరరావు, మందారపు వెంకయ్య, పద్మావతి, కందుల భాస్కర్ రావు, కోలేటి ఉపేందర్, మేడ నారాయణ సామినేని రామయ్య, పెంద్రకోల రాంబాబు, సీపీఎం నాయకులు బట్టు రాజు, మెట్టెల సతీష్, వేల్పుల లక్ష్మణ్, రేఖా వీరబాబు వివిధ గ్రామ శాఖల కార్యదర్శులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరునికి ఘనంగా సర్వాంగాభిషేకం






**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన స్వయంభు జమలాపురం శ్రీవెంకటేశ్వర స్వామి వారికి శనివారం వేకువ జామున ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు స్వామివారికి పంచా మృతాలతో ఘనంగా సర్వంగాభిషేకం నిర్వహించి,స్వామివారికి ముత్యాల కవచఅలంకారం చేసి భక్తులకు దర్శనం కల్పించారు.శనివారం కావడంతో ఆలయానికి భక్తులు పోటెత్తారు. మహిళా భక్తులు పొంగళ్ళు చేసి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఎదుట నివేదన చేసి స్వామివారి మొక్కలు తీర్చుకున్నారు. పద్మావతి అమ్మవారి ఆలయ అర్చకులు మాట్లాడుతూ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు అందరూ కూడా పద్మావతిదేవి ఆలయాన్ని దర్శకరించు కుంటేనే జమలాపురం యాత్ర సఫలీకృతం అవుతుందని తప్పనిసరిగా భక్తులు పద్మావతి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకోవాలన్నారు.వచ్చిన భక్తులకు దేవస్థానం వారు ఉచిత అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈవో కొత్తూరు జగన్మోహనరావు, సూపరడెంట్ కె విజయ కుమారి,కృష్ణ ప్రసాద్,వేద పండితులు, అర్చకులు,ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు



**సూర్య ప్రతినిధి ఖమ్మం :** ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీలో ప్రస్తుతం ఉన్న మిర్చి యార్డు నిర్మాణం 15 ఎకరాలలో నిర్మించబడింది. మార్కెట్ యార్డు ఏర్పాటైన తొలినాళ్లలో మిర్చి, పత్తి పంట సాగు తక్కువగా ఉండటంతో రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోలేదు. కానీ కాలక్రమేణా మిర్చి, పత్తి పంట సాగు పెరుగుతూ వచ్చింది. అయితే గత 10 ఏళ్ళలో తెలంగాణ అంతటా మిర్చి, పత్తి పంట సాగు గణనీయంగా పెరిగింది. అంతేకాకుండా పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ సరిహద్దు జిల్లాల నుండి కూడా మార్కెట్ యార్డుకు సరుకుల రాబడి పెరిగింది. దీనివలన ప్రస్తుతం ఉన్నటువంటి మిర్చియార్డు సరియైన పద్ధతిలో లేనందున రైతులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. సీజన్ సమయాలలో 1 లక్ష కంటే ఎక్కువ బస్తాల పంట మార్కెట్ కి వస్తుంది. ఇలాంటి పరిస్థితులలో మార్కెట్ యార్డు స్థలం తక్కువగా ఉండటం మరియు సరియైన మౌళికసదుపాయాలు లేకపోవడం వలన రైతులు తమ పంటను రోడ్లపై వేసుకోవడం జరుగుతుంది. కొన్నిసార్లు 1 కి.మీ కు పైన రోడ్ల మీద రైతులు తమ పంటను ఉంచుకోవడం జరుగుతుంది. 2017 లో దాదాపు 1,50,000 మిర్చి బస్తాలు మార్కెట్ యార్డుకి వచ్చాయి. కానీ సరియైన సదుపాయాలు లేనందున వీటిని రోడ్డుపై వేశారు. ఇది సామాన్య ప్రజలకు అలాగే వాహనదారులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తుంది. అంతేకాకుండా సరియైన సదుపాయాలు లేని కారణంగా కొంతమంది రైతులు వేరే మార్కెట్ యార్డుకి తరలిపోవడం




వలన ఖమ్మం మార్కెట్ యార్డుకి నష్టం కూడా వాటిల్లుతుంది. ఈ విషయాలన్ని దృష్టిలో ఉంచుకొని, రైతుల సౌకర్యార్థం అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ యార్డును పునఃనిర్మించుటకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. తదనుగుణంగా శనివారం మార్కెటింగ్ శాఖ వారు ప్రతిపాదిత డిజైన్లను మంత్రి పరిశీలనార్థం చూపెట్టగా, దానిలో కొన్ని మార్పులను ప్రతిపాదించడం జరిగింది. అన్ని సాంకేతికపరమైన అంశాలను పరిగణలోనికి తీసుకోవల్సిందిగా మంత్రి అధికారులకు సూచించారు. ప్రతిపాదిత నమూనాతో మార్కెటింగ్ శాఖ అధికారులు అన్ని మౌళికసదుపాయాలతో 148.5 కోట్ల అంచనా విలువతో నివేదికను ఈరోజు ప్రభుత్వ ఆమోదానికి పంపించడం జరిగింది.

# రైతన్న నేస్తం ..రేవంతన్న ప్రభుత్వం

**ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం**
**స్వీట్లు పంచి సంబురాలు చేసిన**
**ఎం.ఎల్.ఏ డా.మట్టా దంపతులు**



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :** రైతన్న నేస్తం రేవంతన్న ప్రభుత్వమని సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ అన్నారు.రైతన్నలకి ఏకకాలంలో రుణమాఫి చేస్తున్న సందర్బంగా శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టీ విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేసి,స్వీట్లు పంచి సంబురాలు చేశారు మట్టా దంపతులు.ఈ సందర్బంగా వారు మట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో బాగమైన , ఏక కాలంలో 2 లక్షలు రుణమాఫీ హామీని అమలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు రేవంత్ రెడ్డి కీ తెలంగాణ రాష్ట్ర,సత్తుపల్లి నియోజకవర్గ రైతుల పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు. రైతు రుణమాఫికి సంబందించి త్వరలో విధివినాలు రూపొందించి, రూ.31 వేల కోట్లు రూపాయలు రుణమాఫీ చేస్తున్న సందర్బంగా రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు. ఇచ్చిన మాట తప్పకుండ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లోని అన్ని పథకాలు అమలు చేస్తున్న రేవంత్ రెడ్డి ,రాష్ట్ర మంత్రివర్యులు భట్టి, తుమ్మల, పొంగులేటిలకు ధన్యవాదములు తెలిపారు.. ఈ కార్యక్రమం లో వార్డు కౌన్సలర్లు గ్రాండ్ మౌలాలి, నాగుల్ మీరా,నాయకులు చల్లగుళ్ళ నర్సింహరావు,గాదే సత్యనారాయణ,కొత్తూరు ప్రబాకర్ రావు, విరివాడ నాగభూషణ,రాయల నాగేశ్వరరావు, మట్టా చెన్నారావు, కుమారి,రజియా, నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మహిళలు,రైతు సోదరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక





**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్ :** ఏన్కూరులోని గురుకుల పాఠశాలలో శనివారం తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకు గాను నాలుగవ తరగతి విద్యార్థులకు పోటీలు నిర్వహించారు.వీటిని ఎస్ఐ బాదావత్ రవి ప్రారంభించారు. తొమ్మిది రకాల ఈవెంట్స్ లలో బ్యాటరీ టెస్ట్ నిర్వహించి,జిల్లా స్థాయి కనీసం 10 మార్కులు దాటిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయరాజు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, తిమ్మరావుపేట ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ ప్రిన్సిపాల్ దాసరి రమేష్,వ్యాయామ ఉపాధ్యాయులు పొదెం వీరయ్య, భూక్యా రమేష్, శ్రీను, రమేష్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగకు అండగా నిలబడదాం

**ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి గ్రామసభ**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పెనుబల్లి మండలం భయన్నగూడెం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి గ్రామసభను నిర్వహించి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పినూతన గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎంఎస్పి జాతీయ ప్రధాన కార్యదర్శి కొలికపోగు వెంకటేశ్వరరావు మాదిగ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత జరుగుతున్న నేపథ్యంలో మాదిగ యువత మొత్తం మందకృష్ణ మాదిగకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఆవిర్భావ వేడుకలు జులై 7న వరంగల్ కేంద్రంలో మాదిగల ఆత్మ గౌరవ కవాతు పేరుతో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారని అన్నారు. గ్రామాల్లోని మాదిగ యువత మొత్తం ఆత్మగౌరవ కవాతికి తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కవాతులో ప్రతి మాదిగ యువత తెల్ల చొక్కా, నల్ల ప్యాంట్, మెడలో నల్ల టవల్, చేతిలో దరించి దండోరా జెండాలతో పాల్గొనాలని తప్పకుండా డ్రెస్ కోడ్ పాటించాలని సూచించారు. ప్రతి గ్రామంలొ ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మెలను ఏర్పాటు చేసి 30 సంవత్సరాల జెండా పండుగను ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలొ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కోట ప్రసాద్ మాదిగ, మండల కో కన్వీనర్ కన్నె పోగు కుటుంబరావు మాదిగ, అధికార ప్రతినిధి సింగిశాల సామ్రాట్ మాదిగ, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఇడుపులపాటి రమేష్ మాదిగ, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వైరా గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో పట్టాలు వితరణ







**వైరా.సూర్యమేజర్ న్యూస్:** గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి ఆద్వర్యం లో లయన్ సూర్యదేవర శ్రీధర్ పుట్టినరోజు సందర్భంగా వైరా మండలం వల్లాపురం గ్రామానికి చెందిన రైతులు నల్లమోతు రవి,బి శిరీష కి రెండు పట్టాలు అందించారు.ఈ కార్యక్రమము లో రీజియన్ ఛైర్పర్సన్ లగడపాటి ప్రభాకరరావు మాట్లాడుతూ ప్రతిఒక్కరు తమ పుట్టినరోజు సందర్భంగా సర్వీస్ చేయాలి అని , ఈ రోజు సర్వీస్ చేసిన లయన్ శ్రీధర్ గారిని అధినందించారు .ఈ కార్యక్రమము లో జి.యం.టి.కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు గంగవరపు కిషన్ రాయ్ వుయ్యూరు రామకృష్ణ మిట్టపల్లి నాగి కిరణ్ పాల్గొన్నారు.

# మాదినేని "నాగరాణి" కి స్వర్ణ నంది అవార్డు





**వైరాసూర్యమేజర్ న్యూస్ :** పరస పరిమళ ఫౌండేషన్ అమృత శ్రీ వర్షిని సాంస్కృతిక సేవా సంస్థ నిర్వహించిన జాతీయ స్వర్ణ నంది పురస్కారాల్లో సామాజిక సేవకురాలైన వైరా కు చెందిన మాదినేని నాగరాణి కి స్వర్ణ నంది అవార్డుకు ఎంపికయ్యారు. హైదరాబాదులోని త్యాగరాయ గాన సభలో శుక్రవారం అవార్డును నాగ రాణి అందుకున్నారు. 2023.24 సంవత్సరంలో అనాధలకు అభాగ్యులకు నిరుపేదలకు సేవలందించడంలో సామాజిక సేవకురాలుగా గుర్తింపు పొందడంతో ఆమె చేసిన సేవలను గుర్తించి అమృత శ్రీ వర్షిని సాంస్కృతి సేవా సంస్థ ఎంపిక చేసింది. మాదినేని నాగరాణి స్వర్ణ నంది అవార్డు అందుకోవటం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు. అభినందనలు తెలిపిన వారిలో మాదినేని నాగమణి యన్న%శీ% మాణిక్యమ్మ రంగా వాసవి రాయపూడి రజని గుడిమెట్ల రజిత రంగా సత్యనారాయణ పుప్పాల అనంత రామయ్య మాదినేని లక్ష్మణ్ రావు తాటిపల్లి సుధీర్ రామన అచ్యుత్ అభినందనలు తెలియజేశారు.

## దశదిన కర్మలకు 50 కేజీల బియ్యం వితరణ..జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ గౌసుద్దీన్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లిజూన్22)సింగరేణి గ్రామంలో పెద్దమ్మ గుడ్డికి చెందిన దిండి నారాయణ అనారోగ్యంతో మృతి చెందారు. దిండి నారాయణ వారి కుటుంబానికి షేక్ గౌసుద్దీన్ శనివారం వారి దశదిన కర్మలకు 50 కేజీల బియ్యాన్ని,₹3000 ఇచ్చారు. మైనార్టీ జిల్లా నాయకుడు మాజీ వార్డ్ మెంబర్ షేక్ గౌసుద్దీన్ వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. అలాగే ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ భీఆర్ఎస్ నాయకుడు ఎండి కలియుల్లా ఖాన్ పేరెని వెంకటేశ్వర్లు తురక రవి దిండి సీత రాములు దిండి కోటయ్య దిండి నాగేశ్వరావు తెలంగాణ ఉద్యమ నాయకుడు సోమంద నాగరాజు నాయకులు హమాలి సంఘం నాయకులు తురక రాంబాబు జూపల్లి వెంకన్న గోపి రామారావు విజయ్ కొడుదల కృష్ణ సద్దాం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# కోల్ బ్లాక్‌లు ప్రైవేట్ పరం అన్యాయం

### మోడీ విధానాలను అడ్డుకుందాం : సి.ఐ.టి.యూ



**సత్తుపల్లి,సూర్య మేజర్ న్యూస్ :** ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన జాతి సంపద బొగ్గును కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా వేలం పెట్టి నిస్సిగుగా మోడీ సర్కారు అమ్ముకుంటుందని,కోల్ బ్లాక్ ప్రైవేట్ పరం అన్యాయమని సి.ఐ.టి.యూ నాయకులు మండిపడ్డారు. సి.ఐ.టి.యూ రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపు మేరకు శనివారం సత్తుపల్లి లోని జె.వి.ఆర్.ఓ.సి. లో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఫిట్ కార్యదర్శి కె.రమణ అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యూ నాయకులు కొలికపోగు మాట్లాడుతూ బొగ్గుబ్లాక్ లను అమ్మడం ఆరంభమేనని,సింగరేణి ఒక్కటే కాకుండా మిగిలిన ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముకోవడానికి మోడి ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తుందని, సకల కార్మికులు సంఘాలకతీతంగా పోరాటాలు చేయాలని,వారికి సి.ఐ.టి.యూ అండగా ఉంటుందన్నారు. సింగరేణి ప్రైవేట్ పరంతో కార్మికుల జీవితాలు బుగ్గిపాలు అవుతాయని,రెగ్యులర్ కార్మికులను వి.ఆర్.ఎస్. పేరుతో ఇంటికి పంపాలనే కుటిల యత్నాలు బీజేపీ మోడీ సర్కారు చేస్తుందని,కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ కార్మికుల వేతనాలలో కోతలు విధిస్తూ సంబంధిత సంస్థలు శ్రమ దోపిడి చేస్తున్న చూసి చూడనట్లు కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యూ జిల్లా నాయకులు మల్లూరు చంద్రశేఖర్, జంజునూరి తిరుపతిరావు,మీసాల వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రశీదును తప్పకుండా తీసుకోవాలి

### జిల్లా వ్యవసాయ అధికారిణి ముండ్లపాటి విజయనిర్మల



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్) :** రైతులు విత్తన దుకాణాల్లో పంటల సాగు కోసం విత్తనాలు కొనే సమయంలో తప్పనిసరిగా రశీదును తప్పనిసరిగా తీసుకోవాలని, అట్టి రశీదును పంటకాలం చివరి వరకు భద్రపరచుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారిణి ముండ్లపాటి విజయనిర్మల అన్నారు. శనివారం మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో పత్తి, జనుము, జీలుగ పచ్చి రొట్ట పైర్లను ఆమె సందర్శించారు. రైతులు పంట సాగులో విత్తనాలు విత్తేటప్పుడు నేలలో తగినంత పదును ఉండాలని, 60 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయినప్పుడే పత్తి సాగుకు నేల అనుకూలంగా ఉంటుందని ఆమె తెలిపారు. విత్తనాలు కొనుగోలు చేసిన రసీదును భద్రపరచుకోవడం ద్వారా జున్ను స్వచ్ఛత లోపాల వల్ల లేదా మొలక శాతం తక్కువ అయినప్పుడు తగిన పరిహారం కోరే హక్కు రైతుకు ఉంటుందన్నారు. పచ్చిరొట్ట పైర్లు జనుము, జీలుగు లు సాగుద్వారా నేల యొక్క సారాన్ని పెంపొందించడంతోపాటు రసాయన ఎరువులపై పెట్టుబడి ఖర్చు కొంతమేరకు తగ్గుతుందన్నారు. అదేవిధంగా కలుపు మొక్కల పెరుగుదలను నిరోధించి, నేల భౌతిక స్థితి మెరుగుపడి మీరు ఇంకే గుణం పెరుగుతుందన్నారు. ఏఈవోలు నమోదు చేసే పంటల నమోదు ద్వారా భవిష్యత్తులో పంటలకు కొనుగోలు పంటల సాగులెక్క ఖచ్చితత్వం,ఎరువుల సరఫరా, పథకాల అమలకు ప్రామాణికంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సర్వశుద్ధి సరిత, వ్యవసాయ విస్తరణ అధికారి బద్దల కార్తీక్ రైతులు పాల్గొన్నారు.

## వైరాసబ్ రీస్టార్ కార్యాలయంముందునిరసనచేపట్టిన''దిద్దుపుడి''వాసులు





**వైరా.సూర్యమేజర్ న్యూస్ :** వైరా మున్సిపాలిటీ పరిధిలోని దిద్దుపూడి గ్రామంలో ఉన్న గ్రామ కంఠం భూమిలో రెండు దశాబ్దాల కాలం క్రితం నిరుపేద స్థానికులు ఇల్లు నిర్మించుకున్నారు ఆ భూమి లోతట్టు ప్రాంతం కావడంతో వర్షాలకు ఇండ్లు తడిసి నేలమట్టమయ్యాయని ఆ పరిస్థితుల్లో వేరే ప్రాంతంలో ఇల్లు నిర్మించుకొని జీవిస్తున్నామని తెలిపారు మేము నివసించిన స్థలాల్లో స్థానిక అక్రమార్కులు తమ భూమిని అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఒకే ఇంటి నెంబర్ పై ముగ్గురు వ్యక్తులు 1100 గజాల స్థలాన్ని అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని మరి కొంతమంది మరో వెయ్యి గజాలను రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు గ్రామ కంఠం భూమిని అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని రిజిస్ట్రార్కు వినత పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

# తెదేపా సీనియర్ నేత 'భాగం' కు ఘన నివాళి

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** మండల పరిధిలోని గోవిందాపురం (ఏ) గ్రామానికి చెందిన తెదేపా జిల్లా నాయకులు భాగం రమేష్ తండ్రి తెదేపా సీనియర్ నాయకులు భాగం భోగేశ్వర రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం విధితమే. శనివారం అయన దశదినకర్మ స్వగ్రామమైన గోవిందాపురం (ఏ)గ్రామంలో జరిగింది. తెదేపా సీనియర్ నాయకుడు భాగం భోగేశ్వరరావు చిత్రపటానికి తెదేపా పార్లమెంటరీ అధ్యక్షులు డా. వాసిరెడ్డి రామనాథం, శ్రీ రక్షా హాస్పిటల్ అధినేత డా. గోంగూర వెంకటేశ్వరరావు (జివి), బోనకల్ తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, గిర్దావర్ గుగులోతు లక్ష్మణ్, బోనకల్, ఆళ్లపాడు మాజీ సర్పంచ్ లు భూక్య సైదా నాయక్, మద్రి తిరుపతిరావు, పారా లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భాగం నాగేశ్వరరావు, తెదేపా నాయకులు రావట్ల సత్యనారాయణ, నందమూరి సత్యనారాయణ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భోగేశ్వరరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.



సూర్య
www.suryaa.com
ఆదివారం 23, జూన్ 2024

# యువత ఒలింపిక్స్ క్రీడల వైపు దృష్టి పెట్టాలి - డీస్ పి చంద్రభాను




**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)**–యువత ఒలంపిక్స్ క్రీడల వైపు దృష్టి పెట్టడం ద్వారా చెడు వ్యసనాల వైపు వెళ్ళరని, తద్వారా నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందని ఇల్లందు డిఎస్పి చంద్రబాను అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఒలంపిక్ డే సందర్భంగా 20వ తేదీ దమ్మపేటలో మొదలైన ఒలంపిక్ డే రన్ 21వ తేదీ భద్రాచలం చేరుకొని అక్కడ నుండి 22వ తేదీ ఉదయం ఏడు గంటలకు ఇల్లందు చేరుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. ఒలింపిక్ క్రీడా జ్యోతి ని క్రిడాకారులు ఇల్లందు డిస్పీ చంద్రభానుకు అందచేయగా స్థానిక క్రిడాకారులు తో పాటు సింగరేణి హై స్కూలు నుండి ఒలింపిక్ డే రన్‌లో చాలా ఉత్సాహంగా డిస్పీ రన్‌లో పాల్గొన్నారు. పోలిస్ శాఖలో క్రీడాకారులకు మంచి స్థాయి గుర్తింపు ఉంటుందని ఆయన తెలిపారు .ఇల్లందు సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారయణ మాట్లడుతూ ఒలింపిక్ క్రీడల లో పతకాల సాదన లో వెనకబడి ఉందని, ఈ ఒలింపిక్ డే రన్ నిర్వహణ ద్వరా జిల్లా లొ ఒలింపిక్ క్రీడల పట్ల అవగహన వస్తుందని అన్నారు. ఇల్లందు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాతీయ బస్కెట్ బాల్ క్రిడాకారుడు సుమీత్ కొరి అద్వర్యంలో జరిగిన ఈ ఒలింపిక్ డే రన్ లో క్రిడాకారులు, సింగరేణి స్కూలు పిఈటి వీరభద్రం, ఇందు, జిల్లా అథ్లెటిక్ కోచ్ పి నాగేందర్, టౌన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కొరి, బస్కెట్ బాల్ క్రిడాకారులు రాజేష్, శ్రీకాంత్, అఖిల, సునీత కొరి పాల్గున్నారు.ఈ ఒలింపిక్ డే రన్ రేపు ఉదయం ప్రకాశం స్టేడియం , కొత్తగుడెం చేరుకుంటుందని భద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు. 23 వ తేదీ అంతర్జాతీయ ఒలింపిక్ డే సందర్భముగా ముగింపు వేడుకలు ఉంటాయని తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో శైవ క్షేత్రంలో చండీ హోమం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి దేవాలయంలో శనివారం పౌర్ణమి ని పురస్కరించుకొని మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో చండీ హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఊటుకూరి సత్యనారాయణ శర్మ, సాయి శర్మ హోమగుండంలో సమిధలు, నెయ్యిని సమర్పించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు చండీ హోమం ప్రాముఖ్యతను వివరించారు. ఆటంకాలు, బాధలను అధిగమించి శత్రులపై విజయం సాధించి సంతోషకరమైన జీవితాన్ని గడపడానికి చండీ హోమం ప్రధాన కారణమన్నారు. హోమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో నెలలో ప్రతి పౌర్ణమికి చండీ హోమం,మాస శివరాత్రికి శివపార్వతుల కళ్యాణం, ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన భక్తులు 9959108107 చరవాణి ద్వారా సంప్రదించాలన్నారు.

# మాజీ మున్సిపల్ చైర్మన్ మడత రమకు మాతృ వియోగం



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ మడత రమ వెంకట్ గౌడ్ మాతృమూర్తి బాలసాని సరోజన శనివారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు. గత నెల రోజులుగా ఆమె అస్వస్థతతో హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం గత రెండు రోజుల క్రితం స్వగ్రామమైన వరంగల్ పట్టణానికి ఆమెను తీసుకొచ్చారు. రెండు రోజులపాటు తమ సొంత నివాస గృహంలో ఉన్న అనంతరం శనివారం మృతి చెందింది. ఈ వార్త ఇల్లందు పట్టణంలో దావణంలా వ్యాపించడంతో వివిధ వర్గాలకు చెందిన ప్రజలు వరంగల్ బయలుదేరి వెళ్లారు. ఆమె మృతి పట్ల శాసనసభ్యులు కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ జానీ పాషా, టిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు దిండిగల రాజేందర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డదానియల్, పులి సైదులు, టీబీజీకేఎస్ ఇల్లందు బ్రాంచ్ ఉపాధ్యక్షులు ఎస్ రంగనాథ్, ఏక్తా హౌస్ ఇన్చార్జి మునాఫ్, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణంలోని వివిధ వ్యాపార సంస్థల అధిపతులు తమ తీవ్ర సంతాపాన్ని తెలిపారు.

# నీట్-2024 పరీక్షను రద్దు చేయవద్దు

**–పేపర్ లీకేజీ పై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలి**



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్రంలో జరిగిన నీట్–2024 పరీక్షలో ఎటువంటి పేపర్ లీకులు జరిగినట్టుగా ఆధారాలు లేనందున నీట్–2024 పరీక్షను రద్దు చేయవద్దని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరిలాల్ నాయక్ పేర్కొన్నారు. ఎక్కడైతే పేపర్ లీక్ అయ్యిందో,అక్రమాలు జరిగాయో అటువంటి చోట్ల పూర్తి విచారణ జరిపి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని అటువంటి రాష్ట్రాలలో మరలా నీట్ పరీక్షను నిర్వహించాలన్నారు. అక్రమాలు జరగని పేపర్ లీక్ అవని రాష్ట్రాలలో కూడా నీట్ పరీక్షలు రద్దు చేయాలని డిమాండ్ చేయడం సమంజసం కాదని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.అనేకమంది పేద తల్లిదండ్రులు అహర్నిశలు కష్టపడి ,గంపెడాశలతో వారి పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని ,కొన్ని సంవత్సరాలుగా కోచింగ్ ఇప్పించి, చదివిస్తే వారి పిల్లలు మంచి మార్కులు సాధించారన్నారు. ఇప్పుడు ఏ మాత్రం తప్పు చేయని విద్యార్థుల యొక్క నీట్ పరీక్షను రద్దు చేస్తే,వారిచే మరలా నీట్ పరీక్ష రాయిస్తే,వారు మరల మంచి మార్కులు సాధిస్తారని గ్యారంటీ ఎవరైనా ఇవ్వగలరా? వారికి మరల మంచి మార్కులు రాకపోతే వారికి ఏ విధంగా న్యాయం జరుగుతుందన్నారు. ఎవరో కొంతమంది అక్రమాలకు పాల్పడితే అందరినీ శిక్షించడం సరికాదని, అమాయకులైన విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూడాలని,అటువంటి అమాయకులైన విద్యార్థుల కుటుంబాలకు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరారు.

# రైతు రుణ మాఫీ రూ 2 రెండు లక్షలకి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం

**–విలేకరుల సమావేశంలోస్పష్టం చేసిన కాంగ్రెస్ నేతలు.**



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్)– అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్‌గాంధీ వరంగల్ డిక్లరేషన్‌లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే రైతులకు రూ 2 లక్షల రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గ సమావేశంలో రైతులకు రుణమాఫీ చెల్లించడానికి నిర్ణయం తీసుకుందని ఆగస్టు నెలలోపులోనే అమలు పరచబోతుందని కాంగ్రెస్ నేతలు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్, ఇల్లందు వైస్ ఎంపీపీ మండల రాము, న్యాయవాది సువర్ణపాక సత్యనారాయణ స్పష్టం చేశారు. శనివారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రూ 1లక్ష రుణమాఫీ చేస్తామని వాగ్దానాలు చేశారే తప్ప అమలు చేయలేకపోయారని వారు విమర్శించారు. రైతులను బ్యాంకుల చుట్టూ తిప్పి తిప్పి చివరకు రుణమాఫీని ఎగ్గొట్టారని వారు అన్నారు. సీజన్ రాకముందే ఎరువులు, విత్తనాలు, మందుల కట్టలు, పురుగుమందులు సబ్సిడీకి సిద్ధంగా ఉంచి రైతులకు ఇబ్బంది కలగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లో మచ్చు కూడా డబల్ బెడ్ రూమ్ నిర్మించి ఇవ్వలేక పోయిందని, దళిత బంధు, బీసీ బందు వేళ్ళ మీద లెక్క పెట్టిన మాదిరిగా ఇచ్చి లక్షలాది మందికి ఇచ్చినట్టు యువతను మభ్యపెట్టి పబ్బం గడుపుకున్నారని విమర్శించారు. పేదోళ్ల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని వారికి నిత్యం కావాల్సిన ఆరు గ్యారెంటీలలో 70 శాతం అమలుపరిచారని మరికొన్ని త్వరలోనే అమలుపరచబోతుందని వారు అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో ఇల్లందు ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, మండల నాయకులు ఎట్టి హరి కృష్ణ, ఈసం నర్సింహారావ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ జాఫర్, ఎంపిటిసి సురేందర్, ఎంపీటీసీ తాటి యశోద, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిల్లా శ్రీనివాస్, భానోత్ శారద,ముక్తి కృష్ణ, తాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ బాలాజీ కళ్యాణం..

**–స్వామివారి సేవలో పాల్గొన్న డిపిఓ వి.చంద్రమౌళి దంపతులు**



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన వైష్ణవాలయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం స్వామివారి కల్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో స్వామివారి కల్యాణాన్ని ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ సాంప్రదాయ పద్ధతిలో శాస్త్రోక్తంగా జరిపించారు. స్వామివారి సేవలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పంచాయతీరాజ్ అధికారి వి చంద్రమౌళి దంపతులు పాల్గొని స్వామివారి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. తొలుత వారికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు, దర్శనం అనంతరం వారికి స్వామివారి పట్టు వస్త్రాలను బహుకరించి, తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# రుణమాఫీతో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది



### – కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌడిశాల రామనాథం.

పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – రుణమాఫీ రైతులకు మేలు జరుగుతుందని పినపాక మండలం మండల అధ్యక్షులు గౌడిశాల రామనాథం అన్నారు. శనివారం ఈ బయ్యారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వరంగల్ రైతు డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు ఒకే దఫాలో రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించిందన్నారు. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9మధ్య ఐదేళ్ల కాలంలో రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించిందని పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన మాట కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. రూ.2 లక్షల వరకు వ్యవసాయ రుణాల మాఫీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. 48 లక్షల మంది రైతులకు రూ.31 వేల కోట్ల రుణమాఫీకి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం ప్రశంసనీయమన్నారు. 2024 ఆగస్టు 15 తేదీ లోపు రుణమాఫీ పూర్తిచేసేందుకు కసరత్తు జరుగుతోందని వ్యాఖ్యానించారు. సర్కారు నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాతల హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా రైతు వరి నారు పోయకముందే మే నెలలో సన్నాలకు రూ 500లు బోనస్ ప్రకటించడం పై హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం కాబట్టే రైతు నారు వేయక ముందే ముందస్తుగా బోనస్ ప్రకటించారన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతాంగం తరపున రాష్ట్ర మంత్రివర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొంబత్తిని శ్రీనివాస్ రావు, మైనారిటీ సెల్ పినపాక నియోజకవర్గం అధ్యక్షులు బషీరుద్దీన్, సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మిరెడ్డి, గంగిరెడ్డి వెంకట్ రెడ్డి, జాడి రాంబాబు, స్వతంత్ర రెడ్డి, గట్ల శ్రీనివాస్ రెడ్డి, పొనగంటి మల్లయ్య, ముక్కు వెంకటేశ్వర్ రెడ్డి, కూనరపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ ప్రాంతంలోని గొత్తికోయల గ్రామంలో వైద్య శిబిరం

### – చిన్నారులకు టీకాలు వేసిన వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక





చంద్రుగొండ, సూర్య(మేజర్న్యూస్) – మండలపరిధిలో మద్దుకూరు గ్రామ శివారు అటవీ ప్రాంతంలోని మంగళబోడు గ్రామంలో శనివారం ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో ఉన్న వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన మందులను అందజేశారు. అలాగే జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి రక్తం నమూనాలు సేకరించి రక్త పరీక్షలు చేశారు. అలాగే గ్రామంలో ఉన్న చిన్నారులకు టీకాలు వేసారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి వైద్యాధికారిని మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు దరిచేరకుండా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా ఇంటి పరిసరాల్లో మురుగునీరు నిలువ లేకుండా చూసుకోవాలన్నారు. దోమలు కుట్టకుండా దోమతెరలు, మస్కిటో కాయిల్స్, ఉపయోగించాలన్నారు. ముఖ్యంగా వ్యక్తిగత శుభ్రత పాటించడం ద్వారా మనకు ఎలాంటి వ్యాధులు దరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది చేస్తారు ఎస్తేరు రాణి, హెచ్ఈఓ పి కృష్ణయ్య, ఎంపీయుఎఫ్ సీనియర్ టి సుశీల, ఎంపీహెచ్వో రాందాస్, ఆశా రాములమ్మ, 102 సిబ్బంది నాగరాజు గ్రామ పెద్దలు, తదితరులు, పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాల పంపిణీ



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ గుండాల వారి ఆధ్వర్యంలో 2024 సేవా కార్యక్రమాల్లో భాగంగా శనివారం గుండాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పలకలు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ గుండాల అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే 30 మంది నిరుపేద విద్యార్థులకు నోట పుస్తకాలు పెన్నులు, పలకలు తో పాటు స్కూల్ డ్రెస్ కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. వాసవి క్లబ్ నిర్వహిస్తున్న సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు తవిడిశెట్టి నాగరాజు, తవిడిశెట్టి రాంబాబు, మానాల వీరన్న, మానాల శ్రావణ్, నాగ మల్లయ్య, గోలి కిరణ్, పాలడుగు భరత్, తాటికొండ వీరన్న, గౌరిశెట్టి శరత్ ఉపాధ్యాయులు నారాయణమ్మ, మంజుల, రాజ్యలక్ష్మి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజల ఆదరణ మరువలేనిది - వినోద్ రావు



చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్) – ఉమ్మడి జిల్లాలో జరిగిన ఎంపీ ఎన్నికల్లో తన పై ఎంతో ఆదరణ చూపినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని బిజెపి పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన తాండ్ర వినోద్ రావ్ పేర్కొన్నారు.శనివారం జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో వినోద్ రావ్ మాట్లాడారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎంతో చూపారని, ప్రజా సమస్యల ఎజెండాగా పనిచేయాలని నిర్ణయించామన్నారు. పెండింగ్ లో ఉన్న భద్రాద్రి కొత్తగూడెం లోని ఎయిర్ పోర్ట్ విషయమై సంబంధిత మంత్రులతో చర్చించటం జరిగిందని ఉమ్మడి జిల్లా అభివృద్దే ధ్యేయంగా పనిచేయాలని నిర్ణయించామన్నారు. మారుమూల గ్రామాలలో కూడా మమ్మల్ని ఆదరించినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఏ పార్టీకైనా ప్రజా తీర్పే ముఖ్యమని రాబోయే జెడ్పిటిసి, ఎంపీటీసీ, పంచాయతీ ఎన్నికల్లో పార్టీలోని అందరు కార్యకర్తల నాయకుల సహకారంతో ఎక్కువ స్థానాలు గెలిచేలా పార్టీ బలోపేతం అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు గొడుగు శ్రీధర్, చుంచుపల్లి మండల అధ్యక్షుడు రాయుడు నాగేశ్వరరావు, గాంధీ పలు జిల్లా మండల నాయకులు కార్యకర్తలు బిజెపి అభిమానులుపాల్గొన్నారు.



## కోల్ బ్లాకులను ప్రైవేటు వారికి వేలం వేయడం ఆపాలి -సీఐటీయూ డిమాండ్

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ వేగవంతం చేస్తుందని,అందులో భాగంగానే కేంద్ర బొగ్గు గనుల మంత్రి కిషన్ రెడ్డి మన రాష్ట్ర వ్యక్తి అయ్యి ఉండి కూడా దేశం లోని 60 బొగ్గు బ్లాకులను వేలం వేయడం అదీ హైదారాబాద్ ను వేదిక చేసుకోవడం అందులోవున్న సింగరేణి బొగ్గు బ్లాకులను సైతం వేలం వేయడం కిషన్ రెడ్డి చేతగానితనానికి నిదర్శనం అన్నారు. రాష్ట్రం లో 8పార్లమెంట్ స్థానాలు గెలుచుకుని తాము ఏమీ చేసినా ప్రజల మద్దతు తమకే ఉన్నదని బీజేపీ మంత్రులు ఎంపీలు దూకుడు ప్రదర్శిస్తున్న పద్దతి సారి కాదని ఆయన అన్నారు. బొగ్గు బ్లాకుల వేలం వేయడం ఆపాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమానికి తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన వహించగా మహమూద్, లక్ష్మణ్, రాము,పవన్ పాసి,భద్రు,శ్రీనివాస్,సుగుణ తదితరులు పాల్గొన్నారు.




## కొత్త బొగ్గు గనులను ఏర్పాటు చేసి ఇల్లందు మనుగడను పెంచాలి

### – కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కి విన్నవించిన నాయనీ సైదులు బృందం

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–సింగరేణి ఏరియా వ్యాప్తంగా ఉన్న పలు కార్మిక సమస్యలు, సింగరేణి యాజమాన్యం కోల్ బ్లాక్స్ టెండర్లలో పాల్గొని వచ్చే విధంగా చూడాలని బిఎంఎస్ ఇల్లందు బ్రాంచ్ ఉపాధ్యక్షులు నాయని సైదులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కోరారు. అదే విధంగా మూడు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లు, సింగరేణి స్కూల్స్ లో కేంద్రీయ విద్య, అలాగే కాంట్రాక్ట్ కార్మికులకు హైపర్ కమిటీ వేతనాలు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి బకాయి పడ్డ రూ 29వేల కోట్ల వెంటనే చెల్లించాలని కేంద్ర కార్యవర్గం వారు బొగ్గు శాఖ మంత్రుల వారికి విన్నవించడం జరిగింది. బొగ్గు గనులకు పుట్టినిల్లు గా పిలవబడే ఇల్లందు ఏరియా లో ఒక మైన్ కూడా లేకుండా పోయిందనీ, దీని మూలాన ఇల్లందు ఏరియా కార్మికులకు వేరే ప్రాంతాలకు బదిలీలు జరుగుతున్నాయనీ చెప్పారు. జెకె 5 ఓసి ఎక్స్టెన్షన్ బ్లాక్ ఆలస్యం అవుతున్నదనీ, కావున పూసపెల్లి ఓపెన్ కాస్ట్ మైన్ కు కేంద్ర అడవి శాఖ, ఎన్విరాన్మెంట్ అనుమతులు త్వరగా ఇచ్చి పూసపల్లి ఓపెన్ కాస్ట్ త్వరగా ప్రారంభించలని కోరారు. ఈ కార్యక్రమంలో సైదులు వెంట యూనియన్ ప్రధాన కార్యదర్శి పి లీల కృష్ణ ఉన్నారు.



# రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలి

**-రైతు భరోసా పథకం వెంటనే ప్రవేశపెట్టాలి..**
**-6 గ్యారంటీలు తక్షణమే అమలు చేయాలి...**
**-సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి...**
**-సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య**



మణుగూరు,సూర్య(మేజర్ న్యూస్) - రైతులకు వెంటనే రుణమాఫీ చేసి కొత్త రుణాలు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. శనివారం శ్రామిక భవనంలో ఉప్పతల నరసింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని అయన మాట్లాడుతూ తక్షణమే మహిళలకు రూ 2500 బ్యాంకు ఖాతాలో జమ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో నిర్లక్ష్యం కారణంగానే బిజెపికి బలం పెరిగిందన్నారు. నిరుద్యోగులకు భృతి ఇస్తామన్న ప్రభుత్వం అమలు చేయలేదని, కొత్త ఉద్యోగాలు ఇవ్వడంలో కూడా విఫలమైందన్నారు. రైతు రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. కొత్త రుణాలు అందించాలని, రైతు భరోసాని వెంటనే ప్రవేశపెట్టి రైతులను ఆదుకోవాలని అన్నారు. కౌలు రైతులకు,వ్యవసాయ కూలీలకు ఇస్తామన్న పథకాలు వెంటనే అమలు చేయాలన్నారు. రైతులకు అందుబాటులో విత్తనాలు ఎరువులు, పురుగుమందులు ఇబ్బందులు లేకుండా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్షాకాలంలో సీజన్ వ్యాధుల ప్రమాదం నుండి ప్రజలను రక్షించేందుకు ఆసుపత్రులలో అందుబాటులో వైద్యులు మందులు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ , పట్టణ ప్రాంతాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోడిశాల రాములు, సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల్ల లెనిన్ బాబు, సత్ర పల్లి సాంబశివరావు, నాయకులు అల్లె సుధాకర్, మడి నరసింహారావు, నందం ఈశ్వరరావు, తోటపద్మ, బొల్లం రాజు, పల్లపు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# దేశ చరిత్రలోనే రైతు రుణమాఫీ హర్షణీయం

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్**



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- దేశ చరిత్రలోనే రైతులకు ఒకేసారి రూ 2లక్షలు రుణమాఫీ చెయ్యడం హర్షనీయమని పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ గద్దల రమేష్ అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో భాగంగా వరంగల్ రైతు డిక్లరేషన్లో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ రైతులకు రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని ఆనాడు మాట ఇచ్చిన ప్రకారం సుమారు 48 లక్షల మంది రైతులకు రూ 40 వేల కోట్లు పైగా బడ్జెట్ తో రుణమాఫీకి రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం దేశ చరిత్రలోనే హర్షనియమన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమని అన్నారు . ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలయేలా ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ప్రజల సంక్షేమాన్ని కోరుకుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి , మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎంఈఓ ఆఫీసు ముందు సీఐటీయూ ధర్నా



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) - తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మిక యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ ఇల్లందు మండల విద్యా శాఖ అధికారి కార్యాలయం ఎదుట సిఐటియు ధర్నా నిర్వహించి విద్యా శాఖ అధికారి పిల్లి శ్రీనివాస్ కు వినతి పత్రాన్నిఅందజేశారు. అనంతరం జరిగిన సభలో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ హెచ్ సుల్తానా, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ లో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో తాము అధికారంలోకి వస్తే మధ్యాహ్న భోజన కార్మికులకు రూ 10వేల వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీని నిలబెట్టుకోవాలన్నారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలని,మెనూ చార్జీలు పెంచాలిని, కోడి గుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాగి జావ కాయడానికి గ్యాస్ సరఫరా చేయాలని, తదితర డిమాండ్ల సాధనకు ఈ నెల 24న జిల్లా కలెక్టరు కార్యాలయం వద్ద ధర్నా చేపట్టడం జరుగుతుందని, 24న స్కూళ్ల లో వంట చేయ బోమని పిల్లలకు ఇంటి నుంచి టిఫిన్ బాక్స్ తీసుకుని వచ్చే లాగ హెడ్ మాస్టర్లు పురమయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణమాట్లాడారు. యూనియన్ మండల కార్యదర్శి కుమారి అధ్యక్షతన జరిగిన సభలో ఐలమ్మ, కనకమ్మ, మీరా, కౌసల్య యాదమ్మ, సరిత, జయ, సుభద్ర, వీరమ్మ, సమ్మక్క, సుజాత, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా తయారీదారులపై బైండోవర్ కేసులు నమోదు

**- ప్రభుత్వ ఆదేశాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**
**- ఆప్కారి ఎస్సై రమేష్ హెచ్చరిక**



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)- ప్రభుత్వం నిషేధించిన గుడుంబా తయారు చేస్తూ ఆప్కారి అధికారులకు పట్టుబడిన పలువురిపై రెవిన్యూ కార్యాలయంలో బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఆప్కారి ఎస్సై రమేష్ తెలిపారు. శనివారం చంద్రుగొండ రెవిన్యూ కార్యాలయంలో ఆప్కారి అధికారులు ప్రవేశపెట్టిన ముగ్గురు వేక్తులపై తహశీల్దార్, మెజిస్ట్రేట్ బి సంధ్యారాణి బైండోవర్ కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆప్కారి శాఖ ఎస్సై రమేష్ మాట్లాడుతూ ఇటీవల మండల పరిధిలోని సుంకర బంజర టేకుల బంజర గ్రామాలకు చెందిన ముగ్గురు వ్యక్తులు నిషేధిత గుడుంబా తయారీకి సంబంధించిన బెల్లం, పటిక, నిలువలు చేయడంతో నమ్మదగిన సమాచారం రావడంతో దాడులు చేసి వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే పట్టుబడిన ముగ్గరిని నేడు మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి బైండోవర్ కేసులో నమోదు చేయడం జరిగిందన్నారు. బైండోవర్ కేసులు నమోదైన వ్యక్తులు సంవత్సరం పాటు తిరిగి మళ్లీ గుడుంబా తయారీకి ప్రయత్నాలు చేస్తే అట్టి వారిపై రూ లక్ష రూపాయలు జరిమానా, జైలు శిక్షతో పాటు, శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.. కావున ప్రభుత్వం నిషేధించిన గుడుంబాను ఎవరు తయారుచేసిన అట్టివారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్కారి కానిస్టేబుల్ శ్రావణి, కృష్ణవేణి, పాల్గొన్నారు.

# మధ్యాహ్నభోజనకార్మికులపెండింగ్ బిల్లులు చెల్లించాలి. సీఐటీయు.



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మిక యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా టేకులపల్లి మండల విద్యా శాఖ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి విద్యా శాఖ అధికారికి వినతి పత్రాన్ని శనివారం అందజేసారు. అనంతరం జరిగిన సభలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి మాట్లాడారు. తెలంగాణ లో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లోతాము అధికారంలోకి వస్తే ,మధ్యాహ్న భోజన కార్మికులకు రూ 10వేల వేతనం ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. హామీని నిలబెట్టుకోవాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని,మెనూ చార్జీలు పెంచాలని, కోడి గుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని, రాగి జావ కాయడానికి గ్యాస్ సరఫరా చేయాలని తదితర డిమాండ్ల సాధనకు ఈ నెల 24న జిల్లా కలెక్టరు కార్యాలయం వద్ద ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ఆ సందర్భంగా స్కూళ్ల లో వంట చేయ బోమని, పిల్లలకు ఇంటి నుంచి టిఫిన్ బాక్స్ తీసుకుని వచ్చే లాగ హెడ్ మాస్టర్ లకు పురమయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు నాగలక్ష్మి, జయ, పాపమ్మ, మంగి, అచ్చి, బుల్లి, సోన, విజయ భారతి, సుజాత, భారతి, తదితరులు పాల్గొన్నారు.

# నూతన కలెక్టర్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన దోసపాటి



అశ్వాపురం,సూర్య(మేజర్ న్యూస్) - ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన జితేష్ వి పాటిల్ ని శ్రీ శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్, దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు దోసపాటి పిచ్చేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి, జ్ఞాపికను అందజేసారు.

# ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని పరమర్శించిన సిపియం పార్టి నాయకులు

అశ్వాపురం,సూర్య(మేజర్ న్యూస్) -మండలంలోని రామచంద్రాపురం, మల్లెలమడుగు, మ్నొండికుంట గ్రామాల సిపియం పార్టి నాయకులు శనివారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని పరమర్శించారు. పరమర్శించినవారిలో సిపియం సినియర్ రైతు సంఘం నాయకులు సర్గం బాల నర్సయ్య, దండి రాములు, బొడ్డు రాములు, బొమ్మరోతు రామయ్య, వెల్పుల రాఘవులు, మ్నొండికుంటకు చెందిన పినికెసి సూధకర్ రెడ్డి, మంగి వెంకట రమణ, ఆవూల సూధకర్, సింగం సత్యానారాయణ, రామచంద్రాపురం నకు చెందిన తూము వెంకన్న ,పగడాల ఆశోక్ రెడ్డి, బద్దం శంబి రెడ్డి, కొప్పల పద్మ తదితరులు ఉన్నారు.



# ఆ నాలుగు బ్లాకులు సింగరేణికి దక్కేనా...

- రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం ఫలించేనా....
- టెండర్ల పద్ధతి కాకుండా నేరుగా కేటాయించాలంటున్న సంఘాలు
- శ్రావణపల్లి ఓసి కేటాయింపులో సందిగ్ధత తొలిగేనా...





కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - ప్రభుత్వరంగ సంస్థ అయిన సింగరేణిని ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు తెలంగాణ ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే క్రమంలో ప్రధానంగా ఉన్న నాలుగు ఓపెన్‌కాస్ట్ బొగ్గు గనులను సింగరేణికి కేటాయించాలని కార్మిక సంఘాలు, కార్మికవర్గం కోరుతున్నారు. ఈ నెల 24వ తేదీన కేంద్ర ప్రభుత్వం కోలిండియా వ్యాప్తంగా బొగ్గుబ్లాకుల వేలంపాట ప్రక్రియను కొనసాగిస్తున్న నేపథ్యంలో సింగరేణి పరిస్థితిని కూడా దృష్టిలో ఉంచుకోవాలని సింగరేణి ప్రాంతంలోని శ్రావణపల్లి, కె.కె. ఓపెన్‌కాస్ట్ గనులతో పాటు గతంలో వేలం పాట నిర్వహించిన సత్తుపల్లి-2, కోయగూడెం ఓసిలను కూడా సింగరేణికి టెండర్లతో సంబంధం లేకుండా నేరుగా కేటాయించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ నెల 22వ తేదీన కేంద్ర బొగ్గుగనుల శాఖ సహాయ మంత్రి జి.కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. అయితే శ్రావణపల్లి ఓపెన్‌కాస్ట్ బొగ్గుగనిని సింగరేణికి కేటాయించాలని రెండు నెలల క్రితం ఆనాటి కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ అధికారులు, మంత్రిని కోరాడంతో సానుకూలంగా స్పందించారని అప్పట్లోనే ప్రచారం కూడా జరిగింది. అయితే కోయగూడెం ఓపెన్‌కాస్ట్ బొగ్గుగనిని వేలంపాట ద్వారా అరబిందో కంపెనీ టెండర్ల ద్వారా దక్కించుకున్నప్పటి ఆ ప్రాంతం ఏజెన్సీ ఏరియాలో ఉండటం వలన ఆ సంస్థ నిర్వాహకులు బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను ప్రారంభించలేదు. అలాగే సత్తుపల్లి ఓసి బొగ్గు గనికి కూడా టెండర్ల ప్రక్రియ పూర్తి అయిన్పటికి, దానిని దక్కించుకున్న కంపెనీ కోలిండియా యాజమాన్యం, కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖతో అగ్రిమెంట్లు చేసుకోకపోవడం వలన ఆ బొగ్గుగనిని కూడా బొగ్గు ఉత్పత్తిని సింగరేణి ఆధ్వర్యంలో ఉత్పత్తి చేయడం జరుగుతుంది. తిరిగి ఈ నెల 24వ తేదీన బొగ్గు బ్లాకుల వేలంపాట ప్రక్రియలో భాగంగా సింగరేణిలోని బొగ్గుగనులకు కూడా వేలంపాట నిర్వహించనున్నారు. దీంతో కార్మికసంఘాలు, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒరిస్సాలోని నైనీ బొగ్గుబ్లాకులను టెండర్ ప్రక్రియ లేకుండా ఎలా కేటాయించారో అదేవిధంగా సింగరేణి ప్రాంతంలోని సదరు బొగ్గుగనులను కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. బొగ్గు ఉత్పత్తి చేయడంలో సింగరేణి సంస్థ అత్యంత నైపుణ్యం కలిగిన యాంత్రికరణతో పాటు అనుభవజ్ఞులైన ఇంజనీర్లు ఉన్నారని దీనిని దృష్టిలో ఉంచుకొని ఆ బొగ్గుగనులను సంస్థకు కేటాయించాలని సూచిస్తున్నారు. శ్రావణపల్లి ఓపెన్‌కాస్ట్ బొగ్గుగనిలో 119 మిలియన్ టన్నుల బొగ్గు నిలువలుండటంతో 15 యేళ్ళ పాటు ఆ గని నుండి బొగ్గు ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉన్నట్లు కార్మిక సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. ఈ గనిలో జి-10 గ్రేడ్ బొగ్గు లభిస్తుందని సదరు బొగ్గు కూడా నాణ్యత కలిగిందేనని కొందరు అధికారులు వ్యాఖ్యనిస్తున్నారు. కెకె బొగ్గుగనిని కూడా బొగ్గు నిల్వలు ఎక్కువగా ఉన్నాయి. సదరు బొగ్గుబ్లాకులను సింగరేణికి నేరుగా కేటాయించడం వలన ప్రస్తుతం సంస్త ఎదుర్కొంటున్న ఆర్థిక భారం నుండి బయట పడే అవకావాలున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.29 వేల కోట్లు తక్షణమే విడుదల చేసి సంస్థను బలోపేతం చేసేందుకు సహకరించాలని కార్మిక సంఘల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఏది ఏమైనా టెండర్ ప్రక్రియ లేకుండా సింగరేణి ప్రాంతంలోని 4 ఓసి బొగ్గు బ్లాకులను రాష్ట్ర ప్రభుత్వం అనుకున్న విధంగా నేరుగా కేటాయింప చేసుకుంటుందా... లేదా అన్నది వేచి చూడాల్సిందే...

# తాళం వేసితిని.... గొళ్లెం మరచితిని అన్నచందంగా...

- మంచినీటి సమస్యపై మున్సిపల్ అదికారులు స్పందించాలి
- ప్రజలకు మంచినీటి కష్టాలు తొలగేనా...



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా విస్తరించి ఉన్న ప్రాంతాల్లో మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులు కోట్ల రూపాయాలు వ్యయం చేసి పైపులైన్లు వేసినప్పటికి మంచినీటి సరఫరాకు నీరు సప్లై చేయకపోవడం చూస్తుంటే తాళం వేసితిని.... గొళ్లెం మరచితిని అన్న చందంగా మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్న తీరుకు అద్దం పడుతుంది. పట్టణంలో మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు 25 యేళ్ళ క్రితం ఆనాటి పాలకులు కిన్నెరసాని పైపులైన్ల ద్వారా మంచినీటిని అందిస్తున్నారు. పాల్వంచ రూరల్ మండలంలోని కిన్నెరసాని డ్యామ్ నుండి 24 కి.మీ దూరం పైప్‌లైన్లు నిర్మించడమే కాకుండా పట్టణంలో పలు ప్రాంతాల్లో ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించి ప్రజలకు మంచినీరు అందించే ప్రక్రియను కొనసాగిస్తున్నారు. సదరు కిన్నెరసాని పైప్‌లైన్లు పదే పదే పగిలిపోవడమే కాకుండా మరమత్తుల కోసం మున్సిపాలిటీ నుండి లక్షలాది రూపాయాలు వ్యయం చేసినప్పటికి, ప్రతి ఏడాది పైప్‌లైన్ల మరమత్తుల కోసం మున్సిపాలిటీ నిధులు వ్యయం అవుతున్నాయే కానీ ప్రజలకు రోజు విడిచి రోజు నీరు సరఫరా చేస్తున్నామని హామీలు ఇవ్వడమే తప్ప ఆచరణకు నోచుకోకపోవడంతో మంచినీటి సమస్యతో ప్రజలు అల్లడిపోతున్నారు. ఇదిలా ఉండగా మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా కొన్ని ప్రాంతాలు ఏర్పడటంతో ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు దాహర్తిని తీర్చేందుకు నూతనంగా పైప్‌లైన్ల నిర్మాణం చేయడం జరిగింది. కొన్ని ప్రాంతాల్లో లక్షల రూపాయాలు వ్యయం చేసి ఆఫ్ ఆన్ వాల్స్‌ను కూడా ఏర్పాటు చేశారు. ఉదాహరణకు 16వ వార్డులోని న్యూగొల్లగూడెం ప్రాంతంలో నూతనంగా ఏర్పాటైన కాలనీతో పాటు 120 కుటుంబాలు నివసిస్తున్న రాజీవ్‌గృహకల్ప సముదాయానికి పైప్‌లైన్ వేయడం జరిగింది. ప్రతి ఇంటికి కనక్షన్లు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే దాని పైభాగంలో ఒక వాల్‌ను ఏర్పాటు చేశారు. కానీ ఆ వాల్‌ను ఆపరేట్ చేయడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. తమ ప్రాంతానికి మంచినీటి సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను కోరినప్పటికి ప్రత్యేకంగా దృష్టి సారించకపోవడంలో ఆంతర్యామేమిటని ప్రశ్నిస్తున్నారు. న్యూగొల్లగూడెం నుండి రైల్వేట్రాక్ అవతలభాగంలో ఉన్న పాత కొత్తగూడెం వరకు నూతన పైప్‌లైన్లను ఏర్పాటు చేశారు. దీనిపై సూర్య ప్రతినిధి మున్సిపల్ కమీషనర్ శేషాంజన్‌సామిని వివరణ కోరగా పరిశీలిస్తానంటూ ముక్తసరిగా సమాధానం చెప్పారు.

## వరకట్న వేధింపులు తాళలేక మహిళా ఆత్మహత్య



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )- మండలపరిధిలోని కారుకొండ గ్రామపంచాయతీలో వరకట్న వేధింపులు తాళలేక మహిళా పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా నడిగూడెం బృందావనపురం గ్రామానికి చెందిన బాల బోయిన మానస అనే యువతికి లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ గ్రామానికి చెందిన సంతోష్ తో వివాహం జరిగింది. కొన్ని నెలల పాటు వీరి దాంపత్య జీవితం ప్రశాంతంగా ఉండి ఒక బాబు కూడా జన్మించాడు. సంవత్సరం తర్వాత అదనపు కట్నం కోసం వేధించడం ప్రారంభించడంతో యువతి శుక్రవారం రోజు పురుగుల మందు తాగింది. స్పందించిన స్థానికులు కుటుంబీకులు ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాదుకు మెరుగైన చికిత్స కోసం తీసుకు వెళుతుండగా మార్గ మధ్యలో మృతి చెందింది. యువతి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు లక్ష్మీదేవిపల్లి ఎస్ఐ రమణారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మున్సిపల్ కార్మికులకు పనిభారం తగ్గించండి - యాకూబ్ షావలి



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)- ఇల్లందు మునిసిపల్ కార్మికుల పని భారం ఎక్కువైందని పని భారం తగ్గించాలని టిపిఎం డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి అన్నారు.ఇల్లందు తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్-ఇప్టు ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కమిషనర్ ను కలసి మున్సిపల్ కార్మికులు పడుతున్న ఇబ్బందులను చర్చించారు.అనంతరం కమిషనర్‌కు సమస్యలతో కూడినందుకు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో టిపిఎమ్ డబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ షావలి మాట్లాడుతూ ఇల్లందు మున్సిపాలిటీని కార్మికులు దేశంలో రాష్ట్రంలో, జిల్లాలో ఒక గుర్తింపును తీసుకొచ్చారని అన్నారు. గత మూడు నెలలుగా ఆదివారాలకు కూడా రెస్టు లేకుండా ఎన్నికల పేరుతో పనిచేయించారన్నారు. ఎన్నికల అయిపోయినంక కూడా స్పెషల్ డ్రైవ్, పేరుతోటి రెండు పూటలా పని చేయించిన ఇబ్బందికరంగా ఉందన్నారు. కిలోమీటర్ల కొద్ది నడిపిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.వెంటనే పాత పద్ధతిని తీసుకువచ్చి ఒక్కపూట కొనసాగించే విధంగా చూడాలని కోరారు. పిఆర్సి బకాయిలు ఒక్కొక్క కార్మికుడికి రూ 40 వేలు 107 మందికి రావాలన్నారు. పిఎఫ్, 23 నెలలుగా కార్మికుల జీవితంలో నుండి కట్ చేసి పిఎఫ్ ఎకౌంట్లో జమ చేయకపోవడం అత్యంత దుర్మార్గమన్నారు. మేడే పెరిగిన జీతం 13 నెలలుగా ఇవికూడా చెల్లించుట లేదన్నారు. ఈఎస్ఐ మార్చ్ లోనే అయిపోయిందని దాని డబ్బులు కూడా చెల్లించడం లేదని ఈ డబ్బులు కూడా జీవితంలో కట్ చేస్తున్నారని తెలిపారు. కార్మికుల గ్రూప్ ఇన్సూరెన్స్ దీని వ్యాలిడిటీ కూడా అయిపోయిందని, కార్మికులకు పొరపాటున ఏదైనా జరిగితే మున్సిపాలిటీ కార్మికుల పరిస్థితి అధోగతి పాలవుతుందని పేర్కొన్నారు. వెంటనే పై సమస్యలు పరిష్కరించాలని కోరగా పాలకవర్గానితో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు . ఈ కార్యక్రమంలో శానిటరిఇన్స్పెక్టర్లు, రాధాకృష్ణ, సిహెచ్ శ్రీను, నాయని కృష్ణ, బోయపోతుల వెంకటేశ్వర్లు , సంజివ్, ఉమా, భూలక్ష్మి, సంధ్య,ఎల్లబాయి, కలాం, గొ లమంద రాములు, దాసు, వీరస్వామి, చంద్రకళ, వరలక్ష్మి, మీనా తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న ట్రాక్టర్ కు తగిలి వృద్ధురాలు మృతి



చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్)- మండల పరిధిలోని తుంగారం గ్రామంలో శనివారం ఆగి ఉన్న ట్రాక్టర్‌కు తగిలి అప్పికుంట్ల ముత్యం (70) అనే వృద్ధురాలు మృతి చెందింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... వృద్ధురాలు ముత్యం కు గత కొన్ని సంవత్సరాలుగా కంటిచూపు మందగించింది. ఈ క్రమంలో గ్రామంలో మరో వీధిలో నివాసం ఉంటున్న కొడుకు ఇంటికి ముత్యం వస్తుండగా రోడ్డు పక్కనే ఆగి ఉన్న ట్రాక్టర్ తగిలి కింద పడింది. ఈ ప్రమాదంలో వృద్ధురాలి తల రోడ్డుకు బలంగా తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. కొడుకు వెంకటేశ్వర్లు ఫిర్యాదుతో చంద్రుగొండ ఎస్సై మాచినేని రవి కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# జాతీయ స్థాయి పరీక్షల సమగ్రతను కాపాడుకుందాం

- ఎన్టీఏను రద్దు చేయాలి
- నీట్-2024 పరీక్ష తిరిగి నిర్వహించాలి
- సుప్రీంకోర్టు జడ్జితో సమగ్ర న్యాయ విచారణ జరిపించాలి
- జాతీయ స్థాయి పరీక్షల సమగ్రతను కాపాడాలి

-ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – నీట్-2024, యూజిసి నెట్ పరీక్షల అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జితో న్యాయవిచారణ జరిపించాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టిఏ) ను రద్దు చేయాలని, జాతీయ స్థాయి పోటీ పరీక్షల సమగ్రతను కాపాడాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం కమిటీ ఆధ్వర్యంలో నీటి పరీక్షను తిరిగి నిర్వహించాలని, మెడికల్ సీట్ల భర్తీ అధికారం రాష్ట్రాలకే వదిలేయాలనీ, ఉమ్మడి జాబితాలోని అంశమైన విద్యపై రాష్ట్రాల హక్కులను లాగేసుకుని విద్యపై పూర్తి నియంత్రణకు కేంద్రం యత్నిస్తోందని లక్ష్మీదేవిపల్లి, పాలకేంద్రం వద్ద ప్లకార్డులతో పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.అభిమన్యు, బి.వీరభద్రం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యా కేంద్రీకరణకు ప్రయత్నిస్తోందని, విద్యా కేంద్రీకరణతో విపరీతమైన అధికారులు చేజిక్కి, అధికార దుర్వినియోగంతో పేపర్ లీకేజీలు, మాల్ ప్రాక్టీస్ వంటి సమస్యలు పుట్టుకొస్తున్నాయన్నారు. సుప్రీంకోర్టు చొరవ తీసుకుని నీట్ కౌన్సిలింగ్ తక్షణమే ఆపి, తిరిగి పరీక్ష నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నీట్, యూజీసీ నెట్ పరీక్షల లీకేజీ సిఎస్ఐఆర్ కంబైన్డ్ యూజీసీ నెట్ పరీక్ష వాయిదా ఎన్టీఏ వైఫల్యాలే అన్నారు. పేపర్ లీకేజీకుకారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మందా నాగకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు రామ్‌చరణ్. తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు బ్లాక్‌ల వేలాన్ని ఖండించిన సిఐటియు





కొత్తగూడెం సింగరేణి సూర్య (మేజర్‌న్యూస్) – కేంద్రంలోని బిజేపి సర్కార్ 60 బొగ్గు బ్లాక్‌లను వేలానికి పెట్టిందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నర్సింహారావు పేర్కొన్నారు. పివికే గనిలో బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఫిట్ మీటింగ్లో నరసింహారావు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా 60 బొగ్గు బ్లాక్ లలో తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి సమస్త యొక్క శ్రావణపల్లి మెగా ప్రాజెక్ట్ కూడా ఉందని, ఈ వేలానికి వ్యతిరేకంగా సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులలో డిపార్ట్మెంటులలో కార్మికులు నిరసన వ్యక్తం చేస్తున్నారని దీనిని అన్ని కార్మిక సంఘాలు కూడా వ్యతిరేకించాలని ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గని కార్మికులు ఈ మీటింగ్ లో పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా , బొగ్గు బ్లాక్ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు కూడా పార్లమెంటులో బొగ్గు బ్లాక్ ల ప్రైవేటీకరణపై ప్రస్తావించాలని ఆయన కోరారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి మాట్లాడుతూ ప్రభుత్వ రంగం ఆధ్వర్యంలో సింగరేణి కార్మికులకు మనుగడ ఉంటుందని ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. పెట్టుబడి దారులకు బొగ్గు బ్లాకులు వెళితే కార్మికుల రక్షణ, హక్కులు ఉండవని, ఉత్పత్తికే ప్రాధాన్యత ప్రాధాన్యత ఉంటుందని, సంక్షేమ పథకాలు కూడా కొనసాగావని తెలిపారు. దీనిని దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు బ్రాంచ్ అధ్యక్షులు గాజుల రాజారావు, విజయగిరి కొత్తపల్లి రమేష్‌బాబు, భూక్య రమేష్, సమ్మయ్య, నాజర్, తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గుగనులు వేలంకు వ్యతిరేకంగా ఐ.ఎన్.టి.యు.సి మెమోరాండం



కొత్తగూడెం సింగరేణి సూర్య (మేజర్‌న్యూస్) – జాతీయ సంపద అయిన బొగ్గు గనులను వేలం వేసే కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఐ.ఎన్.టి.యు.సి జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ తీవ్రంగా ఖండించారు. ఐ.ఎన్.టి.యు.సి సెక్రటరీ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు శనివారం సత్తుపల్లి లోని స్థానిక జే.వి.యర్ ఓపెన్ కాస్ట్‌గనిలో వైస్ ప్రెసిడెంట్ రజాక్ అధ్యక్షతన మెమోరాండం అందచేశారు. ఈ సందర్భంగా త్యాగరాజన్ , రజాక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎప్పటికీ ఐ.ఎన్.టి.యు.సి సహించదని వాటికి వ్యతిరేకంగా కార్మికులకు మేలు కలిగేలా సింగరేణి మనుగడను కాపడతామని, అవసరమైతే సమ్మె కైనా వెనకాడమని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనులను కేవలం సింగరేణికి మాత్రమే అప్పగించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ సంపద అయిన



బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేయడం ద్వారా బొగ్గు ధరలకు నియంత్రణ లేకుండా పోతుందని, బొగ్గు ధరలను అధికంగా పెంచి ప్రైవేట్ కంపెనీ వారు పవర్ ప్లాంట్స్‌కి అత్యధిక ధరకు అమ్మి పరోక్షంగా ప్రజలపై భారం పెంచుతారు అని తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈ చర్యలను ప్రతిఘటించి బొగ్గు గనులను సింగరేణికి అప్పగించడానికి ఐ.ఎన్.టి.యు.సి ఎప్పటికీ కృషి చేస్తుందని తెలియజేశారు. ఐ.ఎన్.టి.యు.సి ఎప్పటికీ కార్మికులపక్షం అని కార్మికుల సంక్షేమం కోసం పనిచేసే యూనియన్ ఐ.ఎన్.టి.యు.సి అని తెలియచేసినారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు ఎర్రబట్టి విక్రమార్క, తీగల క్రాంతికుమార్, నాగప్రకాష్, ఫిట్ సెక్రటరీలు రామారావు (జే.వి.ఆర్ ఓసి), బాలాజీ (కిష్టారం ఓసి), నగేష్ (ఈపి సిహెచ్పి), సీనియర్ నాయకులు చెన్నకేశవరావు, కాసర్ల సమ్మయ్య, కోటి, ఐవి.రెడ్డి, సురేష్, అశోక్, రవిశంకర్, లింగమూర్తి, రఘువీర్, రాము, కిరణ్, శ్రీనివాసచారి, రఫీ, దాసరి శ్రీనివాస్, రామచందర్, హరి, సందీప్, దావూద్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఇక్బాల్, సతీష్, వెంకటస్వామి, ఐ.ఎన్.టి.యు.సి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టీవీపీఎస్ సభ్యులు

కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య(మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్ గా పదవీ బాధ్యత స్వీకరించిన జితేష్ వి పటేల్ ని విభిన్న ప్రతిభావంతుల సంఘ (టి వి పి ఎస్) సభ్యులు,శనివారం మర్యాదపూర్వకముగా కలిసారు. తెలంగాణ విద్యార్థులకు అవసరమైన నోట్ పుస్తకాలు సభ్యులు, పెన్నులు, పెన్సిళ్లు ఆయనకు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు వి జెఏసి చైర్మన్ సతీష్ గుండపునేని మాట్లాడుతూ 2014 లో స్థాపించబడిన తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం(టి వి పి ఎస్) సమాజ హితమే తమ అబిమతముగా కొనసాగుతున్నారని దివ్యాంగుల సమస్యలు పరిష్కరించటం, వారి చట్టాలపై అవగాహన కలిగించటం, వారికి స్వయం ఉపాధితో ముందుకు సాగేలా చేయూతని అందించడం, దివ్యాంగుల ఆదర్శ వివాహాలు జరిపించడంతో పాటు సమాజ హితమే తమ అబిమతమన్నారు. అనేక సామాజిక కార్యక్రమాలైనా రోడ్డు భద్రతపై అవగాహన కలిగించటం, ఓటర్ ను చైతన్యపరచడం, హరితహారం వంటి కార్యక్రమాలులో పాల్గొని జనాలను చైతన్యపరచడం అనేక కార్యక్రమాల ద్వారా సమాజ హితమే మా అభిమతముగా టి వి పి ఎస్ సాగుతుందని వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ మాట్లాడుతూ ఈ జిల్లా ప్రజలకు సేవలందించే అవకాశం కలగడం చాలా సంతోషమని దివ్యాంగులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వాళ్ళ సమస్యలు పరిష్కారానికై కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజేఏ జిల్లా కన్వీనర్ కాటి నాగేశ్వరరావు, శైలజ, కళా బాబు రెడ్డి, గట్ల రమేష్, చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.



# నేడు జరుగు ఐఎఫ్టియు రాష్ట్ర సదస్సును జయప్రదం



–జె. సీతారామయ్య.

ఇల్లందుటౌన్, సూర్య (మేజర్‌న్యూస్) –29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఇవీ కార్మికులకు ఉరితాడు లాంటివని,తెలంగాణ రాష్ట్రంలో దీనిని అమలు చేయవద్దని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్ టియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జే.సీతారామయ్య అన్నారు. ఈ సందర్భంగా ఈనెల 23న మహబూబాబాద్ లో నిర్వహించే రాష్ట్ర సదస్సులో కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. యూనియన్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని పెంకు ఫ్యాక్టరీ లలో రాష్ట్ర సదస్సు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ దేశంలోని ప్రభుత్వ రంగ పరిశ్రమలను, సంపదలను, వనరులను, కార్పొరేట్ సంస్థలకు మోడీ ప్రభుత్వం అప్పగిస్తుందని అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలని కార్మికులను శ్రమదోపిడి చేసేందుకు ఈ నాలుగు లేబర్ కోడెలను తీసుకువచ్చారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లేబర్ కోడ్ లను అమలు చేయవద్దని దీనిపై రాష్ట్ర శాసనసభలో తీర్మాణం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఐఎఫ్టియు రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈసం నారాయణ, ఐఎఫ్టియు జాతీయ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు,రాష్ట్ర అధ్యక్షులు జి.అనురాధ, కార్యదర్శి ఎం.శ్రీనివాసు, సహాయ కార్యదర్శి ఎస్.శ్రీధర్, ఎండి.రాసుద్దీన్ తదితరులు ప్రసంగిస్తారని ఆయన తెలియజేశారు. ఈ సదస్సుకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి ఎండి.రాసుద్దీన్, తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఏపూరి వీరభద్రం,నాయకులు రవీందర్, నరసింహారావు, రామారావు, రాంబాబు,లింగయ్య, బజారి, నాగేశ్వరరావు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 23, జూన్ 2024

# బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించాలి-ఐఎఫ్‌టియు

**– ఆర్జి–2 లో చనిపోయిన కాంట్రాక్టు వెల్డర్ కుటుంబానికి నష్టపరిహారంతో పాటు ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి**

**– సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల ప్రాణాలకు విలువలేదు**

**– ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు మధుసూదన్ రెడ్డి, యాకుబ్ షావలి**




కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – స్వదేశీ, మోదీ గ్యారంటీ నినాదాలతో 3వ దఫా అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ, అమిత్షా బీజేపీ ప్రభుత్వం జాతీయ వనరులను, ఖనిజాలను, జాతి సంపదలను నిలువునా కార్పోరేట్ కంపెనీలకు కట్టబెట్టే ప్రణాళికను వేగవంతంగా అమలు చేసే ప్రైవేటు విధానాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఐఎఫ్టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు ఆర్.మధుసూదన్ రెడ్డి, షేక్ యాకుబ్ షావలి డిమాండ్ చేశారు. శనివారం కొత్తగూడెం ఐఎఫ్టియు కార్యాలయంలో జరిగిన ఆఫీస్ బేరర్ల సమావేశంలో వారు ప్రకటన విడుదల చేశారు. ఆర్జి 2లో నైట్ షిఫ్టులో కాంట్రాక్టు వెల్డర్ శర్మ చనిపోయారన్నారు. సింగరేణి అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల జరిగిందని మృతుడి కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్గ్రేషియా కుటుంబంలో ఒకరికి పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు దొరక్కుండా చూడాలని కోరారు. దేశంలోని 500 కోల్ బ్లాక్లలో ఇప్పటికే 300 బ్లాక్లను ప్రైవేట్ కార్పోరేట్ కంపెనీలకు దరాదత్తం చేసిందన్నారు. దాని కొనసాగింపులో నిన్నటి నుంచి 60 కోల్ బ్లాక్లను అమ్మటానికి వేలం నిర్వహిస్తున్నదన్నారు . కోల్ ఇండియా, సింగరేని లాంటి ప్రభుత్వ సంస్థలకు అప్పగించి బలోపేతం చేయడం కాకుండా, ప్రైవేట్ వర్గాలకు అమ్మి, మన థర్మల్ స్టేషన్లకు కావాల్సిన బొగ్గును వారి నుంచి కొనుగోలు చేస్తున్నదన్నారు. మన ప్రభుత్వ కోల్ సంస్థలు కోల్ టన్నుకు 3500 – 4000 రూ?లకు అమ్ముతుండగా ఆదానీ, అంబానీ లాంటి గుత్త పెట్టుబడిదారులు, కార్పోరేట్ కంపెనీల నుంచి టన్నుకు రూ 18,000.లకు – 18 లక్షల టన్నులబొగ్గును కొనుగోలు చేస్తున్నదన్నారు. ఇది దగా వ్యవహారమన్నారు. జాతి విద్రోహం. దేశ వనరులను తెగనమ్మే వి మన రాష్ట్రంలో ఇప్పటికే సత్తుపల్లి, కోయగూడెం ఓ.సి.లను అరబిందో, మరో సంస్థకు టీఆర్ఎస్ హయాంలోనే వేలంపు జరిగిందని వేలం జరిగిందని వేలం జరిగిందని ఇప్పుడు మరో 3 బ్లాక్లను వేలానికి పెట్టిందన్నారు. సింగరేణి ఇప్పటికి ఆపరేట్ చేస్తున్న 39 బ్లాకులలో కొన్ని ఓ.సి.లు, అండర్ గ్రౌండ్ మైన్స్ మూతపడ్డాయన్నారు. రానున్న 5–10 ఏండ్లలో మరికొన్ని మూతపడే పరిస్థితి వున్నదన్నారు. ఈ పరిస్థితే వుంటే రానున్న 10–15 ఏండ్లలో సింగరేణి ఉనికికే ముప్పు వున్నది. 140 సం.ల చరిత్ర వుండి, ఎంతో మందికి ఉపాధిని కల్పించిన, ఏజెన్సీ ఏరియాలో అభివృద్ధికి తోడ్పడిన సింగరేణిని కాపాడటం అవసరమన్నారు . సింగరేణి సంస్థకు మన రాష్ట్రంలోని కోల్ మైన్స్ను ఉచితంగా ఇవ్వాలన్నారు . వేలం పాట నుంచి వాటిని మినహాయించాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ ఈ మూడు పార్టీలు ఈ వేలాలకు, ప్రైవేటీకరణకు అనుకూలమన్నారు . వీరి మధ్య విధానపర తేడా లేదన్నారు . వీరు ఇక్కడ మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు . దీనిపై ప్రభుత్వం, రాజకీయ పక్షాలు, కార్మిక సంఘాలు తీవ్ర నిరసన తెలపాలన్నారు. సింగరేణి రక్షణకు, తద్వారా 42,000 మంది ఉపాధి రక్షణకు పాటుపడాలన్నారు. బీజేపీ హయాంలో ఇప్పటికే పరీక్షా పేపర్ల లీకులు 70కి పైగా అయ్యాయన్నారు. తాజా నీట్, యూజీసీ నెట్ వ్యవహారం దాని కొనసాగింపన్నారు. బీజేపీ హయాంలో 7 ఏండ్లలో 2 కోట్ల మంది నిరుద్యోగులకు పరీక్షా విధానం ఆశనిపాతమైందన్నారు. అక్రమార్కుల పాలిట ఈ ప్రభుత్వాలు వరంగా మారాయన్నారు. ఈ సమావేశంలో గోనెల రమేష్, పాయం వెంకన్న, గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు బ్లాకుల వేలం పాటను ఉపసంహరించాలని సీఐటీయు నిరసన



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) – కేంద్రంలో అధికారం లోకి వచ్చిన బీజేపీ నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ వేగవంతం చేస్తుందని, బొగ్గు బ్లాకుల వేలం పాటను ఉపసంహరించుకోవాలని శనివారం సిఐటి యుఆధ్వర్యంలో టేకులపల్లి మండల పరిషత్ కార్యాలయం ముందు ప్లే కార్డులతో నిరసన తెలియజేశారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబీ మాట్లాడారు. అందులో భాగంగానే కేంద్ర బొగ్గు గనుల మంత్రి కిషన్ రెడ్డి మన రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో 60 బొగ్గు బ్లాకులను వేలం వేయడం కోసం వేదిక ఏర్పాటు చేశారన్నారు. ఈ చర్యలను వ్యతిరేకిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రము లో ప్లే కార్డులు ప్రదర్శిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. బొగ్గు బ్లాకు లవేలంపాట నిలిపివేయని యెడల సిఐటియుఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## నాలుగవ తరగతి ప్రవేశాలకు మండలస్థాయి ఎంపికలు.

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– ఈ విద్యా సంవత్సరంలో నాలుగవ తరగతి చదువుతున్న బాలబాలికలకు హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు మండల స్థాయి ఎంపికలు టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో నిర్వహించబడునని మండల విద్యాశాఖ అధికారి టి. రాంసింగ్ శనివారం తెలిపారు. ఈనెల 25న బాలురులకు, 26 న బాలికలకు, ఉదయం 9 గంటలకు ఆసక్తిగల విద్యార్థిని, విద్యార్థులు హాజరు కాగలరని, 1. 9 .2017 నుండి 31. 8 .2017 మధ్య జన్మించి, నాలుగవ తరగతి చదువు తున్న వారు ఎంపికకు అర్హులని తెలిపారు. వచ్చేవారు బర్త్ సర్టిఫికెట్, ఆధార్ ,ఫోటో ,స్టడీ సర్టిఫికేట్ తీసుకొని రావాలని తెలిపారు.పూర్తి వివరాలకు వ్యాయామ ఉపాధ్యాయులకు పి. శేఖర్ 9491543004 .బి మంజీలాల్ 9866707982 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

## ఏకకాలంలో రైతు రుణమాఫీ పట్ల హర్షం

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి అధ్యక్షతన నిన్న జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో రైతు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు ఏకకాలంలో రుణమాఫీ చేయడంపై తీసుకున్న నిర్ణయం పట్ల టేకులపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య దేవా నాయక్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు శనివారం హర్షం వ్యక్తం చేసారు. ఈ సంద్రాభంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని, అప్పుల ఊబి నుండి వారు విముక్తులు అవుతారని ,ఈ నిర్ణయం తీసుకున్నటువంటి రాష్ట్ర క్యాబినెట్ కు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు, క్యాబినెట్ సాహచర మంత్రులు లకు ధన్యవాదాలు తెలిపారు. రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందజేయాలని , సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి సెల్ జిల్లా కన్వీనర్ రసమళ్ళ నరసయ్య, జిల్లా నాయకులు కోరం సురేందర్, ఈది గణేష్, లునావత్ భద్రు,బానోత్ రవి, సర్దార్ నాయక్,అంగోత్ విజయ్, తేజవత్ కోటేశ్వరరావు, శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి



**– సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – ఈ నెల జూన్ 27, 28, 29 తేదీలలో పాల్వంచ పట్టణంలో జరగబోయే సిపిఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితులను అంచనా వేస్తూ.. భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం పోరాటాలు ఉధృతం చేసేందుకు పార్టీ కార్యకర్తలకు రాజకీయ శిక్షణ ఇచ్చేందుకు ఈ తరగతులు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. రాజకీయ శిక్షణా తరగతులు ఈ నెల 27 న గతి తర్కిక భౌతిక వాదం క్లాసు సిపిఎం ఆంధ్ర ప్రదేశ్ కమిటీ సభ్యులు రాష్ట్ర కమిటీ సభ్యులు మిరియం వెంకటేశ్వర్లు బోధిస్తారని,.. భారత సామాజిక పరిణామ క్రమం అనే అంశం పై క్లాసు సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.ఆనందాచారి బోధిస్తారని తెలిపారు. 2 వ రోజు జూన్ 28వ తేదీన.. మతోన్మాదం – ప్రతిఘటన పద్ధతులు అనే అంశంపై తెలంగాణ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ బోధిస్తారని, భారత ఆర్థిక వ్యవస్థ – దాని పరిణామ క్రమం అనే అంశం పై సిపిఎం రాజకీయ విద్యా విభాగం బాధ్యులు బండారు రమేష్ వివరిస్తారని పేర్కొన్నారు. 3 వ రోజు పార్టీ విశిష్టత – సీపీఎం పార్టీ యొక్క కార్యక్రమం అనే అంశంపై సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు పినోమయ్య బోధిస్తారని, సీపీఎం పార్టీ నిర్మాణం – పార్టీ పని పద్ధతులు అనే అంశంపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ బోధిస్తారని తెలిపారు. 3 రోజులు జరిగే సిపిఎం జిల్లాస్థాయి శిక్షణ తరగతులకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కమిటీ సభ్యులు మండల పట్టణ కమిటీ సభ్యులు జిల్లాలో ఉన్న పార్టీ శాఖ కార్యదర్శిలు పాల్గొని జయప్రదం చేయాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# గౌతమ్ పూర్ స్విమ్మింగ్ పూల్ ను సందర్శించిన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – కొత్తగూడెం ఏరియాలో గౌతంపూర్ లోని స్విమ్మింగ్ పూల్ లో జరిగిన సివిల్ మరమ్మతుల, ఎలక్ట్రికల్ లైటింగ్ పనులను జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు సంబంధిత అధికారులతో శనివారం తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ స్విమ్మింగ్ పూల్ దగ్గరలో ఉన్న చెట్టు ఆకులు కాయలు పడకుండా మెష్ ఏర్పాటు చేయాలని అలాగే స్విమ్మింగ్ పూల్ లైఫ్ సేవర్ గా విధులు నిర్వహిస్తున్న అమృతలాల్ కు స్విమ్మింగ్ పూల్ టైమింగ్స్, సిమ్మింగ్ కొరకు వచ్చు వారి వివరాలు అలాగే మెడికల్ టెస్ట్ తప్పక చేసుకున్న వారికి పర్మిషన్ ఇవ్వాల్సిందిగా ఆదేశించడం జరిగింది. అలాగే స్విమ్మింగ్ పూల్ లో జరుగు పనులను త్వరితగతిన పూర్తి చేసి ఉద్యోగులకు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జిఎం జీవి.కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈ , ఎం) అనిల్ సివిల్ సూపర్వైజర్, ఏఐటీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ కే రాములు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## మ్యాన్ వైండింగ్ ఇంజన్ పనితీరును తనిఖీ చేసిన డిడిఎంఎస్

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని మైన్ లో నిత్యం గని లోపలికి ఉద్యోగస్తులు వెళ్ళటానికి వినియోగించే మ్యాన్ వైండింగ్ ఇంజన్ ను దిలీప్ కుమార్, డిడిఎంఎస్ (మెకానికల్) హైదరాబాద్ రీజియన్ శనివారం తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వి దుర్గాప్రసాద్ ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, గ్రూప్ ఇంజనీర్ ఉపేందర్, ఫిట్ ఇంజనీర్ సిహెచ్.శ్రీనివాస్, రక్షణాధికారి ఈశ్వరయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఎజెన్సీ చట్టాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఏఎస్ఐ





కరకగూడెం సూర్య (మేజర్ న్యూస్)– మణుగూరులో ప్రభుత్వ ఉద్యోగం ( పోలీస్ డిపార్ట్మెంట్) ఏఎస్ఐ విధులు నిర్వహిస్తున్న బింగి జ్యోతి భర్త కమలాకర్ బాధ్యతరాహితంగా దౌర్జన్యం చేస్తున్న ఇద్దరి పై చట్ట ప్రకారం చర్య తీసుకోవాలని ఆదివాసి సంఘాల డిమాండ్ చేసాయి. ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలెం కోటి మాట్లాడుతూ చందా లింగయ్య దొర మాజీ ఎమ్మెల్యే, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ భూమిని దౌర్జన్యంగా దున్నిన విషయంలో స్థానిక తహశీల్దార్ తో, సిఐతో మాట్లాడటం జరిగిందని అన్నారు. ఏజెన్సీ చట్టాలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే జరిగే పరిణామాలకు దౌర్జన్యదారులే బాధ్యులవుతారని హెచ్చరించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులను సోదరా భావంతో స్వేచ్ఛగా బ్రతుకనిస్తే రైతులకు ఉపయోగపడే రోడ్లను సైతం ఆక్రమించి దొంగే దొంగ దొంగ అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. ఐదవ షెడ్యూల్డ్ ఏజెన్సీ ప్రాంతంలో...1/59, 1/63, 1/70, 1/77 పిఓటి వంటి చట్టాలు అమల్లో ఉన్నాయి.మండల కేంద్రంలో రైతువారిగా చందా లింగయ్య దొర వ్యవసాయ పొలంలోకి వెళ్లడానికి తను సొంతంగా భూమి కొనుక్కొని రోడ్డు వేయించుకుంటే అట్టి రోడ్డును గిరిజనేతరులైన బింగి జ్యోతి భర్త కమలాకర్ దౌర్జన్యంగా దున్నటం ఎంతవరకు కరెక్ట్ అని ఇలానే చూసుకుంటూ పోతే తొండ ముదిరి ఊసరవెల్లి అయిందనే సామెతల ఉంటుందని తెలియజేస్తున్నామన్నారు. తప్పుడు కాగితలతో న్యాయస్థానాలను సైతం తప్పుదోవ పట్టిస్తున్న వారిపై ఆదివాసి సంఘాలమైన తాము న్యాయస్థానంను ఆశ్రయించి న్యాయపోరాటం, ప్రజా పోరాటం కూడా చేస్తామన్నారు.ఇప్పటివరకు ఒక్క ఎకర%శీ% భూమి నైనా అక్రమంగా గిరిజనేతరుల నుండి ఆదివాసులు లాక్కున్నారా... భూమిని బలవంతంగా లాక్కున్న దాఖలాలు ఆదివాసులకు లేవని ఇకనుండి ఎన్ని ఎకరాలు లాక్కుంటారో లాక్కోండి ఇక మా పోరాటమేంటో నిరూపించే సమయం వచ్చిందన్నారు. ఏజెన్సీ చట్టాల ప్రకారం అదే స్పీడ్ లో ఆదివాసీలు సెంటు భూమి కూడా పోకుండా కరకగూడెం సాక్షిగా కొమరం భీమ్ పోరాట స్ఫూర్తితో తాము పోరాడుతామన్నారు. బలహీన వర్గాలను సోదరా భావంతో చూసామని తమ ఓపికను, మంచితనాన్ని అలుసుగా తీసుకుంటే వాళ్ళ మూర?త్వమే అవుతుందన్నారు.మండలంలో గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా అనేక భూ బదలాయింపులు, భవన నిర్మాణాలు కొనసాగుతున్న కలిసిమెలిసి....బ్రతుకుతున్నామనే సోదరా భావం మాత్రమే మా ఆదివాసులకు తెలుసు పోరాటాలు మొదలేస్తే ఎవరు నష్టపోతారో కాలమే నిర్ణయిస్తుందని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గొగ్గల ఆర్కే దొర, కరకగూడెం మండల అధ్యక్షులు గొగ్గల రవి, ప్రధాన కార్యదర్శి గొగ్గల కృష్ణ, ఉపాధ్యక్షులు సతీష్. పినపాక మండల అధ్యక్షులు కొమరం శ్రీను, ప్రధాన కార్యదర్శి కుర్సం సారయ్య, ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మణుగూరు మండల అధ్యక్షులు కొమరం సైదులు, ప్రధాన కార్యదర్శి మడకం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# మడత రమ తల్లి అంతక్రియలకు హాజరైన ఎమ్మెల్యే కోరం కనకయ్య





ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్పర్సన్ మనత రమా వెంకట్ గౌడ్ తల్లి బాలసాని సరోజన అంత్యక్రియలకు శనివారం సాయంత్రం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య హాజరయ్యారు. వరంగల్ పోచం మైదాన్ లో ని వారి నివాస గృహంలో అంతక్రియలు జరిగాయి. ఈ సందర్భంగా కోరం కనకయ్య మడత రమా దంపతులను ఓదార్చారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు పట్టణం నుండి అనేకమంది హాజరైనారు. టిఆర్ఎస్ జిల్లా నాయకులు దిండిగల్ రాజేందర్, వడ్లమూడి దుర్గాప్రసాద్ , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాస శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్లు రాంజీ, కమల్ కోరి, బాదావత్ సరోజ, కోడి రాజేందర్, మామిడి శివ, కోటగిరి రాజు తదితరులు హాజరయ్యారు.

# సింగరేణిలో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్న టిబిజికెఎస్

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్న్యూస్) – సింగరేణిలో ప్రైవేటీకరణను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికె ఎస్) వ్యతిరేకిస్తున్నదని ఆ సంఘం జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ పేర్కొన్నారు. శనివారం టిబిజికె ఎస్ కార్యాలయంలో జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలో అయన మాట్లాడరు.బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రెండు పార్టీలు ద్వంద వైఖరిని అవలంభిస్తున్నాయని, దొంగలు ఊర్లు పంచుకున్నట్టు సింగరేణి పంచుకోవడానికి ఎత్తుగడలు వేస్తున్నారన్నారు. మాజీ సీఎం కెసిఆర్ ఉన్న రోజుల్లో అనేక ఉద్యమాలు చేసి కోయగూడె ఓసి, శ్రావణ పల్లె ఓసి, సత్తుపల్లి ఓసి, కళ్యాణి గని ఈ నాలుగు బ్లాకులను అడ్డుకోవడం జరిగిందన్నారు. సత్తుపల్లి ఓసి3నీ అమంత కంపెనీ, కోయగూడా ఓసి అరబిందో కంపెనీలు దక్కించుకోవడం జరిగిందన్నారు. ఆ రోజుల్లో టీబీజీ కేఎస్, రాష్ట్ర ప్రభుత్వం, కేసీఆర్ ఒత్తిడి వల్ల పనులు మొదలు కాకుండా అడ్డుకోవడం జరిగిందని తెలిపారు.ఆ కంపెనీలు బ్లాక్ను వదిలివేయడం జరిగిందని, ఆ బ్లాక్స్ ని కేసీఆర్ సింగరేణికి కేటాయించాలని కేంద్రానికి లేఖ రాయడం జరిగిందని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బిజెపి వచ్చిన తర్వాత టెండర్లు పిలవడం జరిగిందన్నారు. ఈ చర్యను ఖండిస్తూ తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం భవిష్యత్తులో అన్ని సంఘాలని కలుపుకుని సింగరేణిలో ప్రణాళికాబద్ధంగా పోరాటం చేస్తామని తెలిపారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిచిన ఏఐటీయూసి, ప్రాతినిధ్యంగా నిర్వహిస్తున్న ఐఎన్ టియూసి రెండు సంఘాలు నిమ్మకు నీరెత్తినట్టు కార్మికుల పక్షాన నిలుబడి పోరాటం చేయకుండా ఉండడం దురదృష్టకరమన్నారు. ఇకనైనా ఈ సంఘాలు స్పందించి కార్మికుల పట్ల సమస్త పట్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో రీజనల్ సెక్రెటరీ కూసాని వీరభద్రం, కార్పొరేట్ ఇంచార్జి తుమ్మ , కొత్తగూడెం ఏరియా ఇన్చార్జ్ గడప రాజయ్య ,కిరణ్ విజయ్ కుమార్, ఎం సూర్యనారాయణ, అహర్లోస్, గణేష్, బూర్గుల రవి, తిరుపతి, సూరజ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర బొగ్గు, గనులశాఖమంత్రిని కలిసిన ఎబికెఎంఎస్-బిఎంఎస్



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్న్యూస్) – కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డిని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ – ఏబికెఏంఎస్–బిఎంఎస్ నాయకులు హైదరాబాద్లోని దిల్సుఖ్నగర్ అతిథి గృహంలో శనివారం కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రితో ప్రత్యేక సమావేశంలో సింగరేణి సంస్థకు సంబంధించిన పలు అంశాలపై క్షుణ్ణంగా వారికి తెలియజేస్తూ తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. సింగరేణికి నూతన బొగ్గు బ్లాక్లు కేటాయించాలని, తెలంగాణ రాష్ట్ర గత ప్రభుత్వము రాజకీయ కారణాలతో బొగ్గు బ్లాక్ల వేలంలో పాల్గొనకుండా సింగరేణి మనుగడకు తీరని అన్యాయం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ట్రాన్స్కో జన్కో నుండి సింగరేణికి సంస్థకు 29వేల బకాయిలు చెల్లించాలి. కావున తగిన చర్యలు తీసుకొని ఈ బకాయిలు సింగరేణికి సంస్థకు వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము చెల్లించి ఆర్థికపరమైనటువంటి సంక్షోభం నుండి కాపాడాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణిలోని కొత్తగూడెం, భూపాల్పల్లి, రామగుండం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు చేయించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. సింగరేణిలో కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలి. కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్య కోసం కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని 2017 నుండి బిఎంఎస్ పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. రామగుండం మెడికల్ కాలేజీ నిర్మాణానికై సింగరేణి భూమితో పాటు రూ. 500 కోట్ల నిధులు ఏర్పాటు చేసినప్పటికిని కేవలము 7 సీట్లే ఇచ్చి సింగరేణి కార్మికులకు పిల్లలకు తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. కోలిండియా మాదిరిగా సింగరేణిలో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ కార్మికులందరికీ కూడా హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించే విధంగా సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేయాలని కోరడం జరిగింది. సింగరేణి సిఎస్ఆర్, డిఎంఎఫ్టి నిధులను సింగరేణి ప్రాంతాలలోనే ఖర్చు చేసి ఆ ప్రాంతాల అభివృద్ధికి తోడ్పడాలని దీనికై తగిన ఆదేశాలు జారీ చేయాలని తెలియజేశారు. కేంద్ర బొగ్గు గనుల మంత్రి జి.కిషన్ రెడ్డి పై విషయాలపై సానుకూలంగా స్పందిస్తూ త్వరలో సింగరేణిలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి కార్మికుల సంక్షేమము మరియు సంస్థ ఆర్థిక స్థితిగతులపై వాస్తవ పరిస్థితి ని కార్మికుల చేస్తానని సంస్థ ను కాపాడటానికి తగిన చర్యలు తీసుకుంటానని అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎబికెఎంఎస్ కార్యదర్శి జెబిసిసిఐ–సిపిఆర్ఎంఎస్–ఎన్ఈ సభ్యులు పి.మాధవనాయక్, ఎబికెఎంఎస్ ఆడిటర్ యం.రమాకాంత్, ఎబికెఎంఎస్ కార్యవర్గ సభ్యులు పులి రాజారెడ్డి సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య ప్రధాన కార్యదర్శి పవన్కుమార్, కేంద్ర కమిటీ శ్రీనివాసరాజు, చాట్ల అశోక్, మదాసి రవీందర్,అన్ని ఏరియాల ఉపాధ్యక్షులు, కార్యదర్శిలు జి.వి.కృష్ణారెడ్డి, అప్పాని శ్రీనివాస్, మొగిలి పాక రవి, నాయని సైదులు, కిషన్, శ్రీధర్రెడ్డి, ఉట్ల గణేష్, సృజన, ధోనికెళ్ళ రమేష్, వడ్డేపల్లి కుమారస్వామి, సాయివేణి సతీష్, పెండెం సత్యనారాయణ, నాగ ప్రసాద్ శ్యామ్, కాసర్ల మోహన్, లీలా కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 23, జూన్ 2024

# గోదావరి వరద ముంపు మండలాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి జిల్లా కలెక్టర్‌కు అందచేయాలి**

**- సమీక్ష సమావేశంలో జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు**





కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – గోదావరి వరద ముంపు మండలాలలో అందరు మండల పరిషత్ అభివృద్ధి అదికారులు అప్రమత్తముగా ఉండాలని, ముందస్తు ప్రణాళికలను సిద్ధము చేసి జిల్లా కలెక్టర్‌కి, ఉన్నత అధికారులకు పంపవలసిందిగా జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు మండల అధికారులకు సూచించారు. శనివారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరములో జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరి వరద ప్రభావంపై, మండల ప్రజా పరిషత్ లకు 15వ ఆర్థిక సంఘం, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులకు సంబందించి 2020–21 నుండి 2023–24 సంవత్సరమునకు మంజూరీ అయిన నిధుల పనులపై, స్టేట్ ఆడిట్ అభ్యంతరములు, మండలములలో గల సిబ్బంది వివరములపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్‌పి చైర్మన్ కంచర్ల మాట్లాడుతూ వరద ముంపు ప్రభావిత గ్రామాలను గుర్తించి అక్కడ ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలి. పునరావాస కేంద్రాలను సిద్ధం చేసుకొని ముంపు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రలకు సురక్షితంగా పంపుటకు సన్నద్ధగా ఉండాలని తెలిపారు. వరదల నుండి ప్రజలను కాపాడుటకు లైఫ్ జాకెట్లు గజ ఈతగాళ్లు నాటు పడవలు, బోట్లు అందుటులో ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని, వరదలువచ్చినపుడు కరెంటు, త్రాగు నీటి సమస్యల పరిష్కారానికి సంబందింత శాఖలను సమన్వయం చేసుకొనుచూ ప్రజలను కాపాడాలని చెప్పారు, పునరావాస కేంద్రాల నందు వరద బాదితులకు భోజనాలు సౌకర్యాలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చర్యలు చేపట్టాలని తెలిపారు. మండల కేంద్రములో కంట్రోల్ రూములను జిల్లా కేంద్ర కార్యాలయలకు అనుసందానం చేసుకొని 24 గంటలు వరద వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలని, ప్రజలకు ఆరోగ్య సమస్యలు ఉన్నయెడల సంబందిత వైద్యదికారులకు తెలియజేస్తు, రెవిన్యూ, పోలీసు శాఖల వారితో సమన్వయ సమవేశములను నిర్వహించుకొని రాబోవు వరదప్రభావం నుండి ప్రజలను కాపాడవలసిందిగా కోరినారు. ప్రభుత్వం అమలు పరచు (6) గ్యారంటి పదకాల అమలు విషయములో అందరు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేల చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి విద్యా సంస్థల్లో 100 శాతం ఫలితాలు సాధించాలి

**–త్వరలో సీబీఎస్ఈ పాఠశాలగా సెక్టర్–3 స్కూల్**

**–విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దాలి**

**–ఖర్చుకు వెనకాడకుండా పాఠశాలల ఆధునికీకరణ**

**–సింగరేణి విద్యా సంస్థల పనితీరుపై సమీక్షలో సీఎండీ ఎన్.బలరామ్**




కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – సింగరేణి విద్యా సంస్థలను అత్యుత్తమ విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా సింగరేణి చరిత్రలో తొలిసారిగా రామగుండం–2 ఏరియాలోని సెక్టర్–3 పాఠశాలలో సీబీఎస్ఈ బోధనను త్వరలోనే ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఇప్పటికే చర్యలు తీసుకోవడం జరిగిందని.. అలాగే సింగరేణి ఆధ్వర్యంలో నడుస్తున్న 9 పాఠశాలలు, 1 జూనియర్ కళాశాల, 1 డిగ్రీ కాలేజీ, 1 పీజీ కాలేజ్, పాలిటెక్నిక్ కళాశాలల పనితీరుపై తొలిసారిగా శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని పాఠశాలల్లో గత ఏడాది సాధించిన 10వ తరగతి ఫలితాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గత ఏడాది పదో తరగతిలో 100 శాతం ఫలితాలు సాధించిన సెక్టర్–3 పాఠశాల, భూపాల పల్లి పాఠశాలల యాజమాన్యాలను అభినందించారు. మిగిలిన పాఠశాలలు కూడా విద్యార్థుల చదువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ, చొరవ తీసుకోవాలని సంబంధిత పాఠశాలల ప్రిన్సిపళ్లను ఆదేశించారు.సింగరేణి విద్యా సంస్థల్లో దాదాపు 7500 మంది విద్యను అభ్యసిస్తున్నారని.. గత ఏడాది 94 శాతం ఫలితాలు సాధించినట్లు జీఎం(ఎడ్యుకేషన్) నికోలస్ వివరించారు.సింగరేణి విద్యా సంస్థలను దేశంలోనే ప్రతిష్టాత్మక విద్యా సంస్థలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, ప్రిన్సిపళు ్ల, కరస్పాండెట్లపై ఎక్కువగా ఉందని అందరూ సమన్వయంతో పనిచేయాలని సీఎండీ పిలుపునిచ్చారు. పాఠశాలల్లో అహ్లాదకర వాతావరణం ఉండేలా చూడాలని, ఖర్చుకు వెనకాడకుండా పాఠశాలల ఆధునికీకరణకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. లపవిత్రమైన విద్యా సంస్థల్లో పనిచేస్తున్న వాళ్లు మరింత అంకిత భావంతో పనిచేయాలని, విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసాన్ని , క్రీడాసక్తిని కూడా పెంపొందించేలా బోధన సాగాలన్నారు. సింగరేణి విద్యా సంస్థల్లో ఇతరులను జోక్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని.. సమస్యలు ఉంటే యాజమాన్యం దృష్టికి తీసుకొస్తే సత్వరమే పరిష్కరిస్తామన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సింగరేణి డైరెక్టర్(పర్సనల్, ఆపరేషన్స్) ఎన్.వి.కె.శ్రీనివాస్, జీఎం(కో ఆర్డినేషన్) జి.దేవేందర్, జీఎం(ఎడ్యుకేషన్) నికోలస్, అన్ని పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపళ్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వరకట్న వేధింపులు తాళలేక మహిళా ఆత్మహత్య

లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )– మండలపరిధిలోని కారుకొండ గ్రామపంచాయతీలో వరకట్న వేధింపులు తాళలేక మహిళా పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా నడిగూడెం బృందావనపురం గ్రామానికి చెందిన బాల బోయిన మానస అనే యువతికి లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ గ్రామానికి చెందిన సంతోష్ తో వివాహం జరిగింది. కొన్ని నెలల పాటు వీరి దాంపత్య జీవితం ప్రశాంతంగా ఉండి ఒక బాబు కూడా జన్మించాడు. సంవత్సరం తర్వాత అదనపు కట్నం కోసం వేధించడం ప్రారంభించడంతో యువతి శుక్రవారం రోజు పురుగుల మందు తాగింది. స్పందించిన స్థానికులు కుటుంబీకులు ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాదుకు మెరుగైన చికిత్స కోసం తీసుకు వెళుతుండగా మార్గ మధ్యలో మృతి చెందింది. యువతి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు లక్ష్మిదేవిపల్లి ఎస్ఐ రమణారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మున్సిపల్ కార్మికులకు పనిభారం తగ్గించండి - యాకూబ్ షావలి



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)– ఇల్లందు మునిసిపల్ కార్మికుల పని భారం ఎక్కువైందని పని భారం తగ్గించాలని టిపిఎం డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి అన్నారు.ఇల్లందు తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్–ఇఫ్టు ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కమిషనర్ ను కలసి మున్సిపల్ కార్మికులు పడుతున్న ఇబ్బందులను చర్చించారు.అనంతరం కమిషనర్‌కు సమస్యలతో కూడినందుకు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో టిపిఎమ్ డబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ షావలి మాట్లాడుతూ ఇల్లందు మున్సిపాలిటీని కార్మికులు దేశంలో రాష్ట్రంలో, జిల్లాలో ఒక గుర్తింపును తీసుకొచ్చారని అన్నారు. గత మూడు నెలలుగా ఆదివారాలకు కూడా రెస్టు లేకుండా ఎన్నికల పేరుతో పనిచేయించారన్నారు. ఎన్నికల అయిపోయినంక కూడా స్పెషల్ డ్రైవ్, పేరుతోటి రెండు పూటలా పని చేయించిన ఇబ్బందికరంగా ఉందన్నారు. కిలోమీటర్ల కొద్ది నడిపిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.వెంటనే పాత పద్ధతిని తీసుకువచ్చి ఒక్కపూట కొనసాగించే విధంగా చూడాలని కోరారు. పిఆర్సి బకాయిలు ఒక్కొక్క కార్మికుడికి రూ 40 వేలు 107 మందికి రావాలన్నారు. పిఎఫ్, 23 నెలలుగా కార్మికుల జీవితంలో నుండి కట్ చేసి పిఎఫ్ ఎకౌంట్లో జమ చేయకపోవడం అత్యంత దుర్మార్గమన్నారు. మేడే పెరిగిన జీతం 13 నెలలుగా ఇవికూడా చెల్లించుట లేదన్నారు. ఈఎస్ఐ మార్చ్ లోనే అయిపోయిందని దాని డబ్బులు కూడా చెల్లించడం లేదని ఈ డబ్బులు కూడా జీవితంలో కట్ చేస్తున్నారని తెలిపారు. కార్మికుల గ్రూప్ ఇన్సూరెన్స్ దీని వ్యాలిడిటీ కూడా అయిపోయిందని, కార్మికులకు పొరపాటున ఏదైనా జరిగితే మున్సిపాలిటీ కార్మికుల పరిస్థితి అధోగతి పాలవుతుందని పేర్కొన్నారు. వెంటనే పై సమస్యలు పరిష్కరించాలని కోరగా పాలకవర్గానితో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు . ఈ కార్యక్రమంలో శానిటరిఇన్స్పెక్టర్లు, రాధాకృష్ణ, సిహెచ్ శ్రీను, నాయని కృష్ణ, బోయపోతుల వెంకటేశ్వర్లు , సంజీవ్, ఉమా, భూలక్ష్మి, సంధ్య,ఎల్లబాయి, కలాం, గొ లమంద రాములు, దాసు, వీరస్వామి, చంద్రకళ, వరలక్ష్మి, మీనా తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న ట్రాక్టర్ కు తగిలి వృద్ధురాలు మృతి



చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్)– మండల పరిధిలోని తుంగారం గ్రామంలో శనివారం ఆగి ఉన్న ట్రాక్టర్‌కు తగిలి అప్పికుంట్ల ముత్యం (70) అనే వృద్ధురాలు మృతి చెందింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... వృద్ధురాలు ముత్యం కు గత కొన్ని సంవత్సరాలుగా కంటిచూపు మందగించింది. ఈ క్రమంలో గ్రామంలో మరో వీధిలో నివాసం ఉంటున్న కొడుకు ఇంటికి ముత్యం వస్తుండగా రోడ్డు పక్కనే ఆగి ఉన్న ట్రాక్టర్ తగిలి కింద పడింది. ఈ ప్రమాదంలో వృద్ధురాలి తల రోడ్డుకు బలంగా తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. కొడుకు వెంకటేశ్వర్లు ఫిర్యాదుతో చంద్రుగొండ ఎస్సై మాచినేని రవి కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# ఐ.ఎన్.టి.యూ.సి మీ వెంటే

## - కార్మికుల కోసం ఉద్యమానికి సిద్ధం



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

కార్మిక వ్యతిరేక కార్యాకలాపాలకు పాల్పడుతూ,జాతి సంపదను అప్పన్నంగా దోచిపెట్టటానికి సిద్ధపడుతున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా, కార్మికులకు అండగా మీ వెంటే ఐ.ఎన్.టి.యూ.సి ఉంటుందని తెలిపారు ఆ సంఘం నాయకులు.శనివారం ఐ ఎన్ టి యూ సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాలతో సత్తుపల్లిలోని జే.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ఘనిలో పిట్ సెక్రెటరీ రామారావు ఆధ్వర్యంలో జాతీయ సంపదైన బొగ్గు గనుల వేలంపై కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్ , కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ రజాక్ తీవ్రంగా ఖండిస్తూ,పి.ఓకు మెమొరాండం అందజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎప్పటికీ ఐ.ఎన్.టి.యూ.సి సహించదని, వాటికి వ్యతిరేకంగా కార్మికులకు మేలు కలిగేలా సింగరేణి మనుగడను కాపడతామని, అవసరమైతే సమ్మె కైనా వెనకాడమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనులను కేవలం సింగరేణి కి మాత్రమే అప్పగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీలు ఎర్రబట్టి విక్రమార్క, క్రాంతి కుమార్, జాయింట్ సెక్రటరీ నాగ ప్రకాష్, సీనియర్ నాయకులు చెన్నకేశవ, కిష్టారం ఫిట్ సెక్రటరీ బాలాజీ, సిహెచ్ పి ఫిట్ సెక్రటరీ నగేష్ , సమ్మయ్య, కోటి, ఐ వి రెడ్డి, సురేష్ ,అశోక్, రవిశంకర్, లింగమూర్తి, రఘువీర్ ,రాము, కిరణ్, శ్రీనివాస, చారి, దాసరి, శ్రీనివాస్, రామచందర్ , హరి, సందీప్, దావూద్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, సి యం,రేవంత్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభి షేకం

**-ఎన్నికల్లో ప్రకటన చేసిన హామీలు నెరవేరుస్తున్నాము**

**-సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**

**-తెలంగాణ రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం**

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూన్ 22 :**

పట్టణంలో ప్రధాన సెంటర్ అంబేత్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాను సారంగా మంత్రులు భట్టి, తుమ్మల, పొంగులేటి సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా, రాగమయి, దయానంద్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ల సారధ్యంలో, ఎన్నికల్లో ప్రకటించిన హామీలలో బాగంగా రైతన్నలకు వకే దఫా రూ, 2 లక్షల రూపాయలను మాఫీ చేస్తున్నట్లుగా ప్రకటించిన నేపథ్యంలో , కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, అందులో బాగంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభి షేకమ్ చేశారు. ఈ కార్య క్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సిడిపిఓ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు శిక్షణ ముగింపు..







**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి (కారేపల్లి జూన్ 22) 2024 బి 2025 సంవత్సరానికి గాను అంగన్వాడీ కేంద్రాలలో నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా సవరించిన ప్రీస్కూల్ పాఠ్యాంశాల బోధనపై సింగరేణి మండలంలోని35 మంది అంగ న్వాడి టీచర్లకి అప్పాయి గూడెం రైతు వేదికలో మూడు రోజులు శిక్షణా కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమంలో క్రింది అంశాల పై అంగన్వాడీ టీచర్లకి అవగాహన కలిగించబడుతుంది.పిల్లల మెదడు అభివృద్ధి ప్రక్రియపై అవగాహన. పూర్వ బాల్య దశ ప్రాముఖ్యత,పిల్లల సమగ్ర అభివృద్ధిలో పూర్వ ప్రాథమిక విద్య యొక్క ఆవశ్యకత,తరగతి గది నిర్వహణ.అభ్యసన మూలల..పిల్లల అభివృద్ధి పరిశీలన గురించి ( అసెస్మెంట్) జూన్ జూలై నెలలకు సంబంధించిన సిలబస్ ప్రకృతి సందర్శన ప్రాముఖ్యత గురించి.ఈ మూడు రోజులుగా అంగన్వాడీ టీచర్స్ కి శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్, అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

# తోటి వర్కర్‌కి ఆర్థిక సహాయం...

**వైరా సూర్య (మేజర్ న్యూస్)...**



గొల్లపూడి గ్రామానికి చెందిన నారగాని.సతీష్ కరెంట్ షాక్ తో మృతి చెందిన విషయం విధితమే.శనివారం ఆయన దశదిన కార్యక్రమానికి కొణిజర్ల మండల ప్రవేట్ ఎలక్ట్రికల్ వర్కర్ల సంఘం మండలాధ్యక్షులు చెల్లా.వెంకన్న,కార్యదర్శి దేవర.నాగరాజు, మాజీ అధ్యక్ష కార్యదర్శి పగడల.నగేష్, మార్నాపుడి. సుమన్ లు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కొణిజర్ల కేంద్రంలోని ఆయుర్వేద వైద్యశాలలో ఎలక్ట్రికల్ వర్క్ చేస్తూ షాక్ గురై ఇటీవల చనిపోవడంతో కుటుంభం ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా సహృదయంతో ఆలోచన చేసిన కొణిజర్ల మండల ప్రవేట్ వర్కర్లు మృతుని భార్య సుధారాణి,కూతురు కృప అమృత లకు ఓదార్చి ధైర్యంగా ఉండాలని కోరారు.ప్రభుత్వం పరంగా వచ్చే బెనిఫిట్స్ లనువచ్చే విధంగా కృషి చేస్తామని,ఎప్పుడు ఎలక్ట్రికల్ వర్కర్ల సంఘం మీకు తోడుగా ఉంటుందని హామీ ఇస్తూ రూ 6116 /-నగదును కుటుంభం సభ్యులకు అందించారు.

# నేడు జరిగే ఐఎఫ్టియు వైరా ఐదవ మహాసభను జయప్రదం చేయండి

**-ఏరియా కార్యదర్శి యలదండి బాబు పిలుపు**

**వైరాసూర్యరూరల్ న్యూస్::-**



ఈనెల23న ఆదివారం ఉదయం 10 గంటలకు వైరా విక్రమ్ భవన్ (అమరుడు కిరణ్ నగర్ )లో నిర్వహిస్తున్నామని అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఐఎఫ్టియు వైరా ఏరియా కార్యదర్శి ఎలదండి బాబు పిలుపునిచ్చారు. శనివారం వైరాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎలదండి బాబు పాల్గొని ప్రసంగించారు. మహాసభకు తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా నాయకులు గుగులోతు రాంబాబు అధ్యక్షత వహిస్తారని, ప్రారంభో పన్యాసం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు సివై పుల్లయ్య చేస్తారని, వక్తలుగా ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఏ వెంకన్న, జిల్లా కార్యదర్శి జి రామయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల అశోక్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ కార్యదర్శి కే అర్జున్ రావు, ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు డి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు ఎస్ కెలాల్ మియా, సిఐల్సి జిల్లా సహాయ కార్యదర్శి డి శిరీష తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. ఈ మహాసభలో కార్మికులు ఎదుర్కొనే సమస్యల మీద చేయటం జరుగుతుందని భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందని ఎలదండి బాబు తెలిపారు. కేంద్ర ప్రభుత్వంబొగ్గు గనులను ప్రైవేటుపరం చేయడాన్ని ఆదానీ అంబానీలకు మేలు చేసే కుట్ర ఇందులో దాగి ఉన్నదని ఆయన తీవ్రంగా విమర్శించారు. లిప్రముఖ రచయిత్రి బుకర్ ప్రైజ్ గ్రహీత అరుంధతి రాయిపై ఢిల్లీ గవర్నర్ ఉపా కేసు బనాయించి మానసికంగా వేధించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమైనదని, కుక్కే కుట్రలో భాగంగానే అరుంధతి రాయి పైన కేసు నమోదు చేస్తున్నారని, గతంలో చాలామంది కుట్ర కేసులు ఎదుర్కొంటూ జైల్లో మగ్గుతున్నారని, భవిష్యత్తులో కూడా మేధావుల మీద తప్పుడు కేసులు బనాయించే ప్రమాదం ఉన్నదని ఇటువంటి చర్యలను ప్రజా స్వామ్యవాదులు ప్రజలు తీవ్రంగా ఖండించాలని ఆయన కోరారు. మహబూబ్నగర్ జిల్లాలో చెంచు బాలికపై అత్యాచారం చేసి,హత్య చేయటం దుర్మార్గమైన చర్యని, నిందితులను కఠినంగా శిక్షించాలని, బాలిక తల్లిదండ్రులకు ప్రభుత్వం ఆర్థికంగా సహకారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# రైతులకు ఒకే దఫాలో రూ, 2 లక్షల ఋణ మాఫీ

## -హర్షం వ్యక్తం చేసిన కిసాన్ కాంగ్రెస్ పార్టీ కల్లూరు మండల అధ్యక్షులు, -శీలం బ్రమ్మారెడ్డి

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూన్ 22 :** వరంగల్ రైతు డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు ఒకే దఫాలో లిరూ.2 లక్షలఋణ మాఫీ చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో జరిగిన మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయించింది. 12/12/2018 నుంచి 9/12/2023 మధ్య ఐదేళ్ల కాలంలో రైతులు తీసుకున్న ఋణాలను మాఫీ చేయాలని, రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించింది. రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం.రూ.2 లక్షల



వరకు వ్యవసాయ ఋణాల మాఫీకి మంత్రివర్గం ఆమోదం డిసెంబర్ 12, 2018 నుంచి డిసెంబర్ 9, 2023 లోపు తీసుకున్న రుణాలకు వర్తింపు.48 లక్షల మంది రైతులకు రూ.31 వేల కోట్ల ఋణ మాఫీకి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం.ఆగస్టు 15, 2024 లోపు రుణ మాఫీ పూర్తిచేసేందుకు ముమ్మర కసరత్తు. మే 6, 2022 నాటి వరంగల్ రైతు డిక్లరేషన్లో రుణమాఫీ హామీ ఇచ్చిన రాహుల్ గాంధీ కాంగ్రెస్.సర్కారు నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా అన్నదాతల హర్షాతి రేకాలు. ఈ సందర్భంగా తెలంగాణ రైతాంగం పక్షాన రాష్ట్ర మంత్రివర్గానికి శీలం బ్రమ్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

# రూ.31 వేల కోట్లతో రైతుల రుణమాఫీ అమలు

## -రుణమాఫీ తట్టుకోలేక ప్రతిపక్షాలు నోరుజారుతున్నారు

## -రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** వచ్చే నెలలో రూ.31 వేల కోట్లతో రుణమాఫీ అమలు చేయనున్నట్లు రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మండలం లోని వివిధ గ్రామాలలో శనివారం పర్యటించారు.ఈ సందర్భంగా జరిగిన సభలలో ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందని అన్నారు.హామీలలో భాగంగా రుణమాఫీ ని వచ్చే నెలలో రూ.31 కోట్లతో అమలు చేసి తీరుతామని పేర్కొన్నారు.రుణమాఫీ ని ప్రతిపక్షాలు తట్టుకోలేక నోరుజారుతున్నారని అన్నారు.పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో వెనక్కి తగ్గేది లేదని అన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అన్నింటిని విడతల వారీగా నెరవేర్చేందుకు ప్రభుత్వం . చితశుద్ధి ఉందని అన్నారు. ఇందిరము ఇళు పేదవాళలో అతి పేదవాళ్లకు ముందు మంజూరు చేస్తామని అన్నారు. లిఫ్ట్ రిపేర్ చేయించి రైతులకు సాగునీటిని ఇబ్బందులు లేకుండా



ఇస్తామని అన్నారు. వివిధ గ్రామాల్లో వినతి పత్రాలను స్వీకరించారు.వాటిని పరిష్కరించాలని అధికారుల ను ఆదేశిం చారు. మోటాపురంలో మంత్రిని రావేల కృష్ణారావు గజమాలతో ఘన ంగా సన్మానించారు. మండలంలోని ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించారు.

ఆయన వెంట రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఎంపీపీ వజ్జా రమ్య,స్థానిక పార్టీ నాయకులు శాఖమూరి రమేష్,వెన్నపూసల సీతారాములు, కోడలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, బచ్చలకూరి నాగరాజు,జెర్రిపోతుల అంజని, రావెళ్ళ కృష్ణారావు గుడిమల్లం పెంటమల్ల పుల్లమ్మ పాతనాటి కన్నారెడ్డి కడియాల నరేష్ కొచ్చర్ల శ్రీనివాసరావు, వెంకన్న,లక్ష్మీనారాయణ, పి మాధవి,మేకల వెంకటేశ్వర్లు,కొమ్మినేని విజయ్,మార్తి కోటి తదితరులు పాల్గొన్నారు.

# ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో రైతు భరోసా విడుదల చేయాలి

## -తెలంగాణ రైతు సంఘం



**వైరా.సూర్యమేజర్:** ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతు భరోసా విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు, శనివారం వైరా మండలం లింగన్న పాలెం గ్రామంలో జరిగిన రైతు సంఘం సమావేశం లో రాంబాబు మాట్లాడుతూ ముందస్తుగా నైరుతి రుతుపవనాలు ప్రభావం తో మే నెల చివర్లో అనుకూలంగా వర్షం రావడంతో జూన్ నెలలో మొదటి, రెండవ వారంలో రైతులు పత్తి విత్తనాల వేయడం జరిగింది అని, తిరిగి వాతావరణం మార్పు వచ్చి ఎండల తీవ్రత ఎక్కువగా ఉండి వేసిన విత్తనాలు మొలక రాకపోవడంతో రైతులు నష్టపోతున్నారు అని , గత రబీ సీజన్లో డిసెంబర్ నుంచి వర్షాలు కురవక, ప్రాజెక్టు లలో నీరు లేక, వాగులు వంకలు చెరువులు కుంటలు క్రింద సాగు చేయలేదు అరకొరగా సాగుచేసిన పంటలు ఎండిపోయి తీవ్రంగా రైతులు నష్టపోయారని, మామిడి లాంటి పండ్లు తోటలు రైతులు కూడా దిగుబడులు గణనీయంగా తగ్గి ఆదాయం లేక అప్పులు చేసే పరిస్థితి నెలకొంది అని రైతులు అవసరాల కోసం రైతు భరోసా విడుదల చేయాలని డిమాండ్ చేశారు, రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నియమనిబంధనలు రూపకల్పన కోసం మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేసి జులై 15 వరకు గడువు ఇవ్వడం,మరల అసెంబ్లీలో చర్చ కూడా జరపాలనే రాష్ట్ర ప్రభుత్వం అలోచన మరింత సమయం పట్టే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతు బంధు నిబంధనలు ప్రకారం రబీ సీజన్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విడుదల చేసిన ప్రకారం ఈ ఖరీఫ్ సీజన్ రైతు భరోసా తక్షణమే విడుదల చేయాలని కోరారు ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు మేడా శరబంధి, కౌలు రైతు సంఘం నాయకులు యనమద్ది రామకృష్ణ,షేక్.జానీ మియా, బాణాల కృష్ణమాచారి, హరి వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య, పాల్గొన్నారు.

# పండితాపురం పశువుల సంత వేలం పాట మరోసారి వాయిదా



**కామేపల్లి -సూర్య మేజర్ న్యూస్** రాష్ట్రంలోనే అతిపెద్ద పశువుల సంతగా పేరుగాంచిన పండితాపురం శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంత వేలం పాటలో కనీస మద్దతు ధర రాకపోవడంతో సంత వేలం పాటను అధికారులు మరోసారి వాయిదా వేశారు. మండలంలోని కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న శ్రీ కృష్ణ ప్రసాద్ పశువుల సంత వేలం పాట 9 నెలలకు గురువారం నిర్వహించారు.వేలంపాట లో కనీస మద్దతు ధర రాలేదని వాయిదా వేశారు మరలా తిరిగి శనివారం వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో ముగ్గురు గిరిజనులు పాల్గొన్నారు. వేలంపాట ఒక కోటి 30 లక్షలకు భూక్యా వీరన్న పాడారు. కనీస ప్రభుత్వ మద్దతు ధర ఒక కోటి 84 లక్షల 70,646 రూపాయలు రాలేదని అధికారులు సంత వేలం పాటను మరోసారి వాయిదా వేశారు. ఈ వేలం పాట ఇప్పటికి రెండుసార్లు వాయిదా పడింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కారేపల్లి రూరల్ సీఐ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై ప్రవీణ్ కుమార్ భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిప్యూటీ సీఈవో టి నాగలక్ష్మి, ఎంపీడీవో జి రవీందర్, ఏన్కూరు, ఖమ్మం రూరల్, రఘునాధపాలెం మండలాల పంచాయతీ ఆఫీసర్లు జీవి నారాయణ, రాజారావు, శ్రీనివాస్ రెడ్డి, కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి నెహ్రూ, వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు అనిల్ , సురేష్, రాజేష్ , రమేష్, శివ కోటేష్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రుణమాఫీతో పెనుబల్లి రైతులలో ఆనందం

## -ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం.



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. పెనుబల్లి మండలం వియ్యం బంజర రింగ్ సెంటర్లో పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏక కాలంలో రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తున్నట్లు ప్రకటించడంతో పెనుబల్లి మండల రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి, మంత్రులకు, స్థానిక శాసనసభ్యులకు పెనుబల్లి మండల రైతులు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుందని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తుందని పలువురు కాంగ్రెస్ నేతలు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో రైతులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్ టీ ఆర్ స్ఫూర్తితో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వైద్య సేవలు : నామ నాగేశ్వరరావు




-అత్యున్నత ప్రమాణాలతో వైద్య సేవలు విస్తరణ
-సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో పెండింగ్ సమస్యలు పరిష్కారం
- పేదలకు మరింత మెరుగైన సేవలందించాలన్నదే బాలకృష్ణ ఆలోచన
- హెల్త్ టూరిజం హబ్ లో బసవతారకం ఆస్పత్రి పాత్ర : సీఎం రేవంత్ రెడ్డి
-బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి 24వ వార్షికోత్సవం కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి , ఆస్పత్రి ట్రస్ట్ బోర్డ్ సభ్యులు , మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు









**హైదరాబాద్ /, ఖమ్మం , జూన్ 22 :** ప్రపంచంతో పోటీ పడే విధంగా హైదరాబాద్ లో హెల్త్ టూరిజం హబ్ ను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసే క్రమంలో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి సేవలను కూడా వినియోగించుకుంటామని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం జరిగిన బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి 24వ వార్షికో త్సవం లో నామ నాగేశ్వరరావు తో కలిసి ఆయన మాట్లాడారు. అద్భుతమైన సౌకర్యాలతో ఏర్పాటు చేసే ఈ హెల్త్ టూరిజం హబ్ లో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి పాత్ర కూడా ప్రముఖంగా ఉంటుందని చెప్పారు.ఆస్పత్రి ట్రస్ట్ బోర్డు సభ్యులు, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి సేవలు మరింతగా విస్తరించేందుకు కావాల్సిన 10 ఎకరాల స్థలాన్ని ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి నందుకు సీఎం కు ప్రత్యేకించి, కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆస్పత్రి సేవలను మరింతగా విస్తరిస్తామని సీఎం ను కోరగా సానుకూలంగా స్పందించారని అన్నారు. ఇందుకు సంబంధించిన భవనాల అనుమతులు కూడా త్వరగా వచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు ఇవ్వడం పట్ల నామ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి సహకారంతో ఆస్పత్రి పెండింగ్ సమస్యలన్నీ పరిస్కారమ య్యాయని చెప్పారు. భవన నిర్మాణ అనుమతులన్నీ సకాలంలో ఇచ్చేలా సీఎం ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు నామ పేర్కొన్నారు. బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి ఒక ఘన చరిత్ర ఉంది.... ఆనాడు ఎన్ టీ ఆర్ పేదలకు సేవ చేయాలనే మహా ఆశయం... ఉన్నత సంకల్ప%శీ%తో ప్రారంభించిన ఈ ఆస్పత్రి నేడు దిన దిన ప్రవర్ధమానమై దేశంలోనే అత్యున్నత ప్రమాణాలతో పేదల సేవలో వర్ధిల్లుతుందని నామ పేర్కొన్నారు. ఆనాడు యన్ టీ ఆర్ స్ఫూర్తిని నేడు చంద్రబాబు నాయుడు, బాలకృష్ణ మరింతగా కొనసాగిస్తూ పేద వర్గాలకు అత్యున్నత స్థాయి లో సేవలు అందిస్తున్నారని చెప్పారు. ఆస్పత్రి అందిస్తున్న మెరుగైన సేవలను టైమ్స్ మ్యాగజైన్, అవుట్ లుక్ వంటి ప్రముఖ పత్రికలు సైతం ప్రముఖంగా ప్రచురించడం ఆస్పత్రి స్థాయిని ప్రతిబింబిస్తుందని తెలిపారు..ఆస్పత్రి చైర్మన్ బాలకృష్ణ కు ఎప్పుడూ పేదలకు మరింత మెరుగైన రీతిలో సేవలందించి, వారి ఆరోగ్యాలను కాపాడాలనే ఆలోచనే ఉంటుందని నామ నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి చైర్మన్ బాలకృష్ణ, సీఈవో కె. కృష్ణయ్య, ట్రస్ట్ బోర్డు సభ్యులు భరత్ తో పాటు నారా బ్రాహ్మణి, దత్తాత్రేయుడు, రాఘవరావు, దశరథరామిరెడ్డి,శివరాం ప్రసాద్ , సిబ్బంది, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

**ఖమ్మం, సూర్య టౌన్ న్యూస్**



లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఈ రోజు లయన్ సభ్యుల ఆర్థిక సహకారంతో కమాన్ బజారులో గత 30 సంవత్సరముల నుండి టీ అమ్ముతున్నటువంటి కొండా అమ్మాయి వికలాంగురాలైన రాశి పెళ్లి ఖర్చుల నిమిత్తం రూ 10000/- లు ఖమ్మం లో అంద జేశారు. ఈ సందర్భంగా ప్రెసిడెంటు క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ వికలాంగురాలైన అమ్మాయి పెళ్ళికి ఆర్థిక సహాయం చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఇంకా రాబోవు రోజులలో ఇటువంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపినారు. ఈ కార్యక్రమములో అధ్యక్షులు తల్లపురెడ్డి క్రిష్ణారెడ్డి, కార్యదర్శి వేముల హనుమంతరావు, జోన్ చైర్మన్ డాక్టరు డి.సి.సి. రావు, పాయల నాగేశ్వరరావు మరియు లయన్ సభ్యులు కమర్తపు కిరణ్,దుర్గా నాగేశ్వరరావు, అత్తలూరి గోవర్ధన్, అబ్దుల్ అలీం మరియు కొండా, రాశి పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో నిందితుడు అరెస్టు: ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్

**ఖమ్మం, సూర్య న్యూస్**

ఖమ్మం నగర పరిధిలో శుక్రవారం ఒకే రోజు మూడు దుకాణాల్లో దొంగతనాలు జరిగిన కేసులో నిందుతుడుని శనివారం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. దొంగతనం చేసిన వ్యక్తి వివరాలకు వెళితే...సూర్యాపేట జిల్లా చింతలపల్లి మండలం, యర్రగుంట తండా కు చెందిన గుగులోత్ నాగరాజు 32 సం, గత రాత్రి (జూన్ 21 )అర్ధరాత్రి సమయంలో నగరంలోని మోహన్‌సాయి మోటార్స్, విజయ సాయి మోటార్స్, మరియు ఏషియన్ పెయింట్స్ దుకాణాలలో చోరి కి పాల్పడినట్లు తెలిపారు.విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం పాత బస్టాండు సమీపంలో నిందుతుడు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

## పలు కార్యక్రమాలకు హాజరైన మాజి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్







**ఖమ్మం, (సూర్య బ్యూరో):** ఖమ్మం మోతినగర్ నందు 47 వ డివిజన్ కార్పొరేటర్ మాటేటి అరుణ నాగేశ్వరరావు గృహ ప్రవేశ కార్యక్రమానికి మాజి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరయ్యారు.వారికి నూతన వస్త్రాలు బహుకరించి వారిని ఆశ్వీరదించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆర్.జే. సి క్రిష్ణ ,పట్టణ అద్యక్షులు పగడాల నాగరాజు ,కార్పొరేటర్ కర్నాటి క్రిష్ణ ,వలరాజు ,మక్బూల్ ,తోట ఉమ వీరభద్రం,కన్నం వైష్ణవి ప్రసన్న క్రిష్ణ,మాజి సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,బిక్కసాని జస్వంత్,బోజెండ్ల రాంమోహన్,జాని,మల్లేషం,మాటేటి కిరణ్,మాటేటి రామారావు,రాకేష్, మస్తాన్,తదితరులున్నారు.

## కర్నాటి కృష్ణను పరామర్శించిన మాజీ మంత్రి పువ్వాడ

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**



సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు 41 డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ అక్రమ అరెస్ట్ చేసినందుకు ఆయన ఇంటికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వెళ్ళి వివరాలు అడిగి తెలుసుకున్నారు.నాలుగు రోజుల క్రితం అక్రమ అరెస్ట్ అయిన కర్నాటి క్రిష్ణ ఇంటికి వెళ్ళి వివరాలు అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పి బిఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీకి అండగా ఉంటానని ఎవరు అధైర్యపడొద్దని అక్రమ కేసులు ఎన్ని పెట్టిన ఎదొర్కొని ధైర్యంగా పోరాడుదామని మాజి మంత్రి పువ్వాడ అన్నారు.బి.ఆర్.ఎస్ పార్టీ ప్రజా ప్రతినిదులకు నాయకులకు,కార్యకర్తలకు ఎవరికి ఎటువంటి కష్టం వచ్చినా అండగా ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆర్ జే. సి క్రిష్ణ ,పట్టణ అద్యక్షులు పగడాల నాగరాజు ,కార్పొరేటర్ వలరాజు ,మాజి సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,బిక్కసాని జస్వంత్,చిన్ని,నవీన్, గిరి,షకీనా,అప్పారావు,వేలాద్,ఉస్మాన్,సాయి తదితరులున్నారు.